SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. NO 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55, సంచిక 211

విజయవాడ, సోమవారం 4-11-1968 THE ANDHRA PATRIKA ఉదయం *** 6 పుటలు : 12 పైసలు

ఆంధ్రపత్రిక చందా వివరాలు

	పోస్టుద్వారా రు. పై.	ఏజంటుద్వారా రు. పై.
1 సంవత్సరము	62-00	44-00
6 నెలలు	31-00	22-00
3 నెలలు	15-50	11-00
1 నెల	5-25	3-75

మేనేజరు, ఆంధ్రపత్రిక

కృతజ్ఞత

ఆంధ్రరాష్ట్ర అవతరణోత్సవ శుభ దినాన మా బోరూన్ ప్రారంభోత్సవమునకు విచ్చేసి తమ ఆశీస్సు లందజేసిన పెద్దలకు, శుభాకాంక్షలు పంపిన మిత్రులకు మా కృతజ్ఞతాభి వందనములు

అన్నపూర్ణ అగ్రికల్చరల్ కార్పొరేషన్,
కాన్వెంట్ వీధి, విజయవాడ—1.

బాంబింగ్ విరమణకు జాన్సన్ నిర్ణయంపట్ల సోవియట్ హర్షం

రాజకీయ పరిష్కారానికి దోహదకారి కాగలదని వ్యాఖ్య

జాతీయ విమోచన దళంపట్ల అమెరికా వాస్తవ దృక్పథానికి సూచన

మాస్కో, నవంబర్ 3: **ఉత్తరవియత్నాంపై అమెరికా బాంబింగ్ విరమణపట్ల సోవియట్ ప్రభుత్వం నిన్న రాత్రి హర్షం ప్రకటిస్తూ, దక్షిణ వియత్నాంలో యుద్ధం త్వరితగతి పరిష్కారానికి ఇది దారి తీయగలదని తెలిపింది.**

750 మాటలు గల ప్రభుత్వ ప్రకటనను మాస్కో రేడియో ప్రసారం చేసింది. సోవియట్ వార్తా సంస్థ 'టాస్' కూడా ప్రచురించింది. బాంబింగ్ విరమణకు జాన్సన్ ఉత్తర్వు ప్రకటించబడిన 48 గంటల అనంతరం మొదటి సారిగా దీనిపై సోవియట్ వ్యాఖ్యానం వెలువడింది.

ఈ నిర్ణయం అమెరికాలో శాసన రాజకీయ శక్తులు విజయాన్ని ప్రతిబింబిస్తున్నదని మొత్తంమీద అంతర్జాతీయఉద్రిక్తత ఇంకా తగ్గే అవకాశాలు ఈ శక్తులు పటిష్టం కావడంపై ఆధారపడివున్నవని సోవియట్ ప్రకటన వివరించింది.

దక్షిణ వియత్నాంలో రక్తపాతానికి స్వస్తి జరగడానికి, వియత్నాంనుంచి అమెరికాసేనలు పూర్తిగా ఉపసంహరింపబడడానికి, మొత్తం మీద వియత్నామీ సమస్యలకు రాజకీయ పరిష్కారానికి ప్రస్తుతం మరింత అనుకూల అవకాశాలు ఏర్పడినవని ఆ ప్రకటన వివరించింది.

ఉత్తర వియత్నామ్‌పట్ల దక్షిణ వియత్నాంలోని జాతీయ విమోచన దళం పట్ల అమెరికా వాస్తవ దృక్పథాన్ని అవలంబించడంపై రానున్న చర్చల ప్రగతి ఆధారపడి వుందని కూడా తెలిపింది.

పామ్‌వాన్‌బా ప్రకటన

పారిస్, నవంబరు 3 : ఇక్కడ కొత్తగా ఏర్పాటు అయిన జాతీయ విమోచన దళ సమాచార కేంద్రం అధిపతి పామ్‌వాన్‌బా నిన్న ఫ్రెంచి టెలివిజన్‌లో ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ. ఉత్తర వియత్నాంపై అమెరికా బాంబింగ్ విరమణ జరిగినంత మాత్రాన బక్కసారి యుద్ధం పరిసమాప్తి అయినట్టు కాదని అన్నారు.

ఇది ఉత్తర వియత్నాంలోని 170 లక్షల మందికి, దక్షిణ వియత్నాంలోని 140 లక్షల మందికి గొప్ప విజయమని ఆయన చెప్పారు.

నిన్న బుధవారంనాడు పారిస్‌లో జరిగే విస్తృతమైన చర్చలలో జాతీయ విమోచన దళం తరపున ఎవరు ప్రాతినిధ్యం వహించేది తన వద్ద వివరాలు లేవని ఆయన అన్నారు.

సైగాన్‌లో ప్రదర్శనలు

సైగాన్, నవంబర్ 3 : బాంబింగ్ విరమణను ఖండించిన అధ్యక్షుడు గుయెన్‌వాన్ తియూను సమర్థిస్తూ వందమంది పార్లమెంటు సభ్యులు నిన్న సైగాన్ వీధులలో ప్రదర్శనలు జరిపారు.

పారిస్ చర్చలలో జాతీయ విమోచనదళం పాల్గొనడానికి అమెరికా సమ్మతించడాన్ని జనరల్ థియు ఖండించిన అనంతరం వీరు అధ్యక్ష భవనానికి పూలగింపుగా వెళ్లారు.

బల్గేరియా ప్రధాని ప్రకటన

బెల్‌గ్రేడ్, నవంబరు 3: ఇతర కమ్యూనిస్టు దేశాలతో చైనా కనుక సహకరించినట్లయితే వియత్నాంలో యుద్ధం ఎప్పుడో ముగిసేదని బల్గేరియా కమ్యూనిస్టు పార్టీ నాయకుడు ప్రధాని జివ్‌కోవ్ నిన్న పేర్కొన్నారు. వియత్నాం ప్రజల విజయాల కారణంగా అమెరికా బలవంతం మీద ఉత్తరవియత్నాంపై బాంబింగు విరమణ జరపవలసి వచ్చిందని ఆయన అన్నారు.

సైగాన్ ధోరణి : అమెరికాదిగ్భ్రాంతి

న్యూయార్క్, నవంబరు 3 : వచ్చే బుధవారంనాడు పారిస్‌లో జరిగే విస్తృత చర్చలలో పాల్గొనేందుకు సైగాన్ ప్రభుత్వం వ్యతిరేకించడంతో అమెరికా ఒక కుదుపు తిన్నది. అయితే సైగాన్ తన మనసు మార్చుకొనగలదని అధికారులు ఆశిస్తున్నారు.

తమ దేశంలో పరిస్థితులనుబట్టికాక, వచ్చే మంగళవారంనాడు జరిగే అమెరికా అధ్యక్షుని ఎన్నికలనుకూడా దృష్టిలో పెట్టుకొని సైగాన్ ప్రభుత్వం పై విధంగా వ్యాఖ్యానించినట్లు దవుత్య వర్గాలవారు భావిస్తున్నారు.

సైగాన్ ప్రభుత్వాన్ని నిక్సన్ సమర్థించగలరని విశ్వసిస్తున్న కొందరు సైగాన్‌సెనెటర్లు అధ్యక్షుని ఎన్నికలో నిక్సన్ గెలుపొందగలరనే భావిస్తున్నారు.

మంగళవారంనాడు జరుగనున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సకాలంలో చర్చలలో సైగాన్ పాల్గొనేటట్టు వాషింగ్టన్ ఒప్పించగలదని కొందరు దవుత్య వర్గాలవారు విశ్వసిస్తున్నారు

వాస్తవంగా చర్చలు ప్రారంభమైనప్పుడు యుద్ధ విరమణ సమస్య, దక్షిణ వియత్నాంలో మిశ్రమ ప్రభుత్వ స్థాపన సమస్య ప్రధానాంశాలు కాగలవని ఈ వర్గాలవారన్నారు.

మొన్న శ్రీ రస్క్ చేసిన పత్రికా ప్రకటనను బట్టి కమ్యూనిస్టేతర స్వతంత్ర దక్షిణ వియత్నాం ఏర్పాటునే అమెరికా ఇంకా కోరుతున్నదని తెలుస్తున్నది.

వియత్నాం ఏకీకరణ కార్యక్రమం తొందరపాటుతోకాని, బలవంతంగాకాని చేయరాదని హానోయ్ అంగీకరించినప్పటికీ, దక్షిణ కొరియావలె స్వతంత్రబద్ధమైన దక్షిణ వియత్నాం ఏర్పాటుకు అంగీకరించబోదని తెలుస్తున్నది.

ప్రభుత్వంలో జాతీయ విమోచన దళం భాగస్వామ్యం వహించేందుకు సైగాన్‌ను అమోదింపజేయడానికి అమెరికా ప్రయత్నించగలదని కొందరు అమెరికన్‌వర్గాలవారు భావిస్తున్నారు. అయితే నిక్సన్ గెలిచినా, హంఫ్రీ గెలిచినా, ఒకవేళ జాన్సన్ కొనసాగినా పై విషయం జరిగే అవకాశం లేదని మరికొందరు భావిస్తున్నారు.



గగనతలం నుంచి గంగానది దృశ్యం

అపోలో-7 వ్యోమగాములు తీసిన ఫొటోల ప్రదర్శన

జాన్సన్‌సిటి, నవంబర్ 3: అపోలో—7 లోడసీ యాత్రికులు తమ 11 రోజుల అంతరిక్ష యాత్రలో తీసిన రంగుల చిత్రాలలో గంగా నది దృశ్యం, హిమాలయ పర్వతాలలో 12 ఉన్నత శిఖరాల దృశ్యం కూడా వున్నది.

వ్యోమ విహారులు తమకు పతకాలు బహూకరింపబడిన సందర్భంలో అధ్యక్షుడు జాన్సన్‌కు ఈ ఫోటోలు చూపించారు.

సూయజ్ కాల్వ దృశ్యం, కేప్‌కెనెడీలోని వ్యోమ నౌకల ప్రయోగ స్థలం దృశ్యం కూడా వీరు ఫోటోలు తీశారు.

శ్రీ అన్నాదురై

న్యూయార్క్, నవంబరు 3: మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్. అన్నాదురై ఎయిర్ ఇండియా విమానంలో రాత్రి మద్రాసుకు తిరిగి వెళ్లే నిమిత్తం లండన్‌కు బయలుదేరి వెళ్లారు.

సమస్యకు పరిష్కారమార్గం

జెనీవా ఒప్పందమేనని శ్రీ భగత్ పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబరు 3 : వియత్నామ్ సమస్యపై ఏలాంటి పరిష్కారం జరిగినా అది 1954 జెనీవా ఒప్పందం ప్రాతిపదికపైనే జరగాలని భారత విదేశాంగ శాఖ సహాయ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నిన్న యిక్కడ పేర్కొన్నారు.

వియత్నామ్ విషయంలో వస్తున్న పరిణామాలపై శ్రీ భగత్ నిన్న విలేకరులతో మాట్లాడుతూ పరిష్కారం జెనీవా ఒప్పందం ప్రాతిపదికపై జరగాలని పెక్కు దేశాలు అభిప్రాయపడుతున్నవని కూడా చెప్పారు.

భారత్‌తో విద్యుద్ధ సంధి కుదుర్చుకొనడానికి పాకిస్తాన్ సిద్ధంగా వున్నదని పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ఇటీవల చేసిన ప్రకటనను విలేకరులుమంత్రిదృష్టికితెచ్చారు.

అయూబ్ ప్రకటన పూర్తిపాఠం ప్రభుత్వ పరిశీలనలో వున్నందున తాను ఇప్పుడే ఎలాంటి వ్యాఖ్యానం చేయజాలనని శ్రీ భగత్ చెప్పారు.

"ఇది ప్రాథమిక విజయంమాత్రమే"

హోచిమిన్ ప్రకటన: ఉత్తర వియత్నామీలు మరింతగా త్యాగాలకు సిద్ధపడాలని విజ్ఞప్తి

హాంగ్‌కాంగ్, నవంబర్ 3 : **ఉత్తర వియత్నాం ప్రజలు మరింతగా త్యాగాలకు, ఇబ్బందులను ఎదుర్కొనడానికి సంసిద్ధం కావాలని అధ్యక్షుడు హోచిమిన్ నేడు హెచ్చరించారు.**

అమెరికా ఉత్తర వియత్నాంపై బాంబింగ్‌ను బలవంతంమీద ఆపివేసిందని ఆయన తన ప్రజలకు తెలియజేశారు. పోరాటం కొనసాగించి, గెలుపు సాధించడానికి ప్రజలు తమ కృతనిశ్చయాన్ని పెంపొందించుకోవాలని ఆయన ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

అమెరికా బాంబింగ్ విరమణ ఉత్తర వియత్నామీలకు ప్రాథమిక విజయం మాత్రమేనని, అమెరికన్లు ఇంకా తమ దురాక్రమణ వ్యూహాలను విడనాడలేదని, దక్షిణ వియత్నాంలో ఇంకా అసంఖ్యాకంగా సేనాలు సాగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

పోరు కొనసాగించి గెలుపొందడానికి తమ కృతనిశ్చయాన్ని పెంపొందించుకొనడం దక్షిణ వియత్నాం విమోచనకు తీర్మానించుకొనడం, ఉత్తర వియత్నాంను పరిరక్షించుకొనడం, వియత్నాం ఏకీకరణకు శాంతియుతంగా కృషి చేయడం ఇప్పుడు ప్రజలందరి పవిత్ర కర్తవ్యమని హోచిమిన్ ఉద్బోధించారు.

ఉత్తర వియత్నాం వార్తా సంస్థ సైగాన్ విజ్ఞప్తిని విడుదల చేసింది.

శ్రీకాకుళం జిల్లాలో తుఫాను భీభత్సం

ఐదుగురిమృతి: వెయ్యిపశువులు, వందలాది ఇళ్లు నష్టం : సిమ్మా జగన్నాథం ప్రకటన

హైదరాబాదు, నవంబర్ 3 : **గతవారం ఎచ్చిన గాలివాన మూలంగా శ్రీకాకుళం జిల్లాలో ఐదుగురు వ్యక్తులు మరణించారనీ, వందలాది ఇళ్లు కూలిపోయి వేలాది గ్రామీణులు నిర్వాసులయ్యారనీ, రాష్ట్ర శాసన సభలోని స్వతంత్రపార్టీ ఉపనాయకుడు శ్రీ సిమ్మా జగన్నాథంవద్దనుంచి నేడు ఇక్కడకు అందిన టెలిగ్రామ్ తెలుపుతోంది.**

పెక్కుళ్లి, సోంపేట, ఇచ్చాపురం తాలూకాలు విపరీతంగా దెబ్బతిన్నవనీ, ఆ తాలూకాలలో దాదాపు వెయ్యి పశువులు చనిపోయాయనీ కూడా ఆయన తెలియజేశారు. వెన్నవారి పల్లెలకు ఇతర ప్రాంతాలతో సంబంధం తెగిపోయిందనీ, వారి గతి ఏమైనదో తెలియలేద"నీ శ్రీ జగన్నాథం పేర్కొన్నారు.

రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణం వచ్చేఏడుప్రారంభం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 3: రామగుండం వద్ద బొగ్గుఆధారంగా పనిచేసే ఎరువుల కర్మాగారం నిర్మాణం 1969 ప్రారంభంలో ప్రారంభమవుతుంది. ముడి పదార్థాలు, నీరు, విద్యుత్తు, ఇతర అత్యవసర పనులకు సంబంధించిన కాంట్రాక్టులనన్నింటినీ ఖరారు చేయడం యిదివరకే పూర్తి అయింది.

దీనికి సుమారు 71 కోట్ల రూపాయలు పెట్టుబడి అవసరం అవుతుంది. దీనిలో సుమారు 31 శాతం విదేశ విదేశ మారకద్రవ్యం కావలసివుంది.

పశ్చిమజర్మనీకి చెందిన ఒక ఎరువుల నిపుణుడు శ్రీ నాటేషేన్ భారత ఎరువుల సంస్థ అడనపుచీఫ్‌ఇంజినీర్ శ్రీ ఎస్. వెంకట్రామన్‌తోను, పారిశ్రామిక శాఖ సంయుక్తకార్యదర్శి శ్రీ ఎ. ఎస్. రాజుతోను కలసి ఆ ఫ్యాక్టరీని నెలకొల్పేస్థలాన్ని గతవారంలో పరిశీలించారు. ఈ స్థలాన్ని గురించి, సింగరేణి గనులనుంచి అత్యల్ప మయ్యేబొగ్గును గురించి జర్మనీ నిపుణుని ఒప్పించినట్లు తెలుస్తోంది.

ఈ ఫ్యాక్టరీ ప్రారంభదశలో ఏడాదికి సుమారు పది లక్షలటన్నుల బొగ్గు అవసరమవుతుంది. ఇందువల్ల సింగరేణి గనులపూర్తి వినియోగానికి అవకాశం ఏర్పడుతుంది. ఈ ఫ్యాక్టరీలో 5 లక్షల టన్నుల యూరియా ఉత్పత్తి అవుతుంది. దీనిలో నైట్రోజన్ 46 శాతం ఉంటుంది. ఇక్కడ ఉత్పత్తి అయ్యే ఎరువులు కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాద్ జిల్లాలకు సరిపోతాయి. వ్యవసాయ రంగంలో వెనుకబడిన తెలంగాణా అభివృద్ధికి యిది తోడ్పడగలదు.

ఈ ఫ్యాక్టరీలో మొదట సుమారు రెండు వేలమందికి ఉద్యోగాలు లభిస్తాయి.

ఈ ఫ్యాక్టరీని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో భారత ఎరువుల సంస్థ నిర్వహిస్తుంది. ఈ సంస్థ సింగ్రీ నుంచి రామగుండంకు త్వరలో నిపుణులను పంపగలదని తెలుస్తోంది.

సేలంలో ఇనుప లోహం ఫ్యాక్టరీ

మద్రాసు ప్రభుత్వం ప్రయత్నం

మద్రాసు, నవంబరు 3: నాల్గవ పంచవర్ష ప్రణాళికలో సేలం ఉక్కుఫ్యాక్టరీ చేర్పటంపై కేంద్రం నుండి ఎటువంటి సూచన రాకపోయినప్పటికీ సేలంలో ముడి ఇనుము త్రవ్వకాలకు మద్రాసు ప్రభుత్వం ఒక పథకం రూపొందించింది.

సేలంలో ఇనుము, లోహాన్ని ఉత్పత్తిచేసే కర్మాగారం స్థాపనకు జపాన్ సంస్థ సుముఖంగా ఉన్నట్లు రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రతినిధి నేడు పి. టి. ఐ. విలేఖరికి తెలియజేశారు. ఈ కర్మాగారానికి రాష్ట్ర ప్రభుత్వం తన వాటా సుమారు 10 కోట్లు యిస్తుంది.

చైనాకువ్యతిరేకంగారష్యాతో భారత్ కుట్రతీవ్రమౌతోందట

స్వరణ్ సింగ్ మాస్కో యాత్రపై నవ చైనావార్తా సంస్థ దుష్ట వ్యాఖ్యానం

హాంగ్‌కాంగ్, నవంబరు 3 : చైనాకు వ్యతిరేకంగా భారత ప్రభుత్వం సోవియట్ యూనియన్‌తో తన సైనిక కుట్రను తీవ్రతరం చేస్తున్నదని నవచైనా వార్తా సంస్థ నేడు ఆరోపించింది.

రక్షణ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నాయకత్వాన భారత సైనిక ప్రతినిధివర్గం ఒకటి "దుష్ట కార్యకలాపాల" నిర్వహణకుగాను ఇటీవల మాస్కో వెళ్లిందని ఆ వార్తా సంస్థ పేర్కొన్నది.

సెప్టెంబరు నెల మధ్యలో సోవియట్ విదేశీ వ్యవహారాల శాఖ ఉప మంత్రి శ్రీ కిర్యూబిన్ న్యూఢిల్లీలో భారత ప్రభుత్వంతో చర్చలు జరిపిన అనంతరం ఈ ప్రతినిధివర్గం వెళ్లిందని కూడా అది తెలియజేసింది.

"భారత దేశాన్ని అదుపుచేసేందుకు, ఆసియాలో నూతన వలస తత్వాన్ని అమలు జరిపేందుకు, అమెరికా సామ్రాజ్య వాదులతో సహకరించి చైనా వ్యతిరేక వలయాన్ని సృష్టించేందుకు "సోవియట్ యూనియన్ ఇటీవల సంవత్సరాలలో భారత దేశానికి భారీ ఎత్తున ఆయుధాలు సరఫరా చేసిందని నవ చైనా వార్తా సంస్థ ఆరోపించింది.

"సోవియెట్ రివిజనిస్టులను మరి కొంత సైనిక సహాయం యాచించేందుకు, చైనాకు వ్యతిరేకంగా సోవియెట్ భారత సైనిక కుట్రను తీవ్రతరం చేసేందుకు శ్రీ సింగ్ మాస్కో వెళ్లారు" అని కూడా అది ఆరోపించింది.

రంజీట్రాఫీ క్రికెట్

ఆంధ్ర జట్టుచే 4 వికెట్లకు 135

హైదరాబాదు జట్టు ఆధిక్యత

గుంటూరు, నవంబరు 3 : ఇచ్చటఆంధ్ర హైదరాబాద్ క్రికెట్ జట్టుల మధ్య జరుగుతున్న రంజీట్రాఫీ క్రికెట్ పోటీలో ఆంధ్ర జట్టు తమ రెండవ ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్ల నష్టానికి 135 పరుగులు చేసింది. అంతకు ముందు హైదరాబాద్ జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 5 వికెట్ల నష్టానికి 401 పరుగులు చేసి ఇన్నింగ్స్ ముగిసినట్లు ప్రకటించారు.

హైదరాబాద్ జట్టు నేటి ఉదయం తన మొదటి ఇన్నింగ్స్ కొనసాగించి, లంచ్ అనంతరం 35 నిముషాలకు 5 వికెట్ల నష్టానికి 400 పరుగులుచేసి డిక్లేర్ చేసింది.

హైదరాబాద్ జట్టులో వహీద్‌యార్ ఖాన్ 174 పరుగులు చేసి ఇంకా అవుట్ కాలేదు. జయంతిలాల్ 153 పరుగులుచేసి ప్రభాకరరాజు బవుల్‌లింగ్‌లో శ్రీధర్ చేతిలో అవుటు అయ్యాడు.

అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆంధ్ర జట్టు, గం. 4.10 నిముషాలకు 4 వికెట్ల నష్టానికి 90 పరుగులు చేసింది. రామప్రసాద్, శ్రీధర్, సత్యదేవ్, చంద్రశేఖరరావులు అవుటయ్యారు.

ఓర్లీఅవీన్, నవంబరు 3 : మొన్న రాత్రి గలీలీ సముద్రానికి దక్షిణ ప్రాంతంలో ఆరబ్ గెరిల్లాలతో జరిగిన తతడ్డు కాల్పులలో గాయపడిన ఇద్దరు ఇజ్రేలీ సైనికులు నిన్న మరణించారని సైనికప్రతినిధి ఒకరు ఇక్కడ చెప్పారు.

వడ్డీ వ్యాపారం అదుపు సమస్య: తిమ్మారెడ్డి హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 3 : వడ్డీ వ్యాపారస్థుల ద్వారా రైతులకు వచ్చే పరపతిని నిషేధించే ముందు, ప్రభుత్వం రైతులకు సరిపడిగా ఋణాలు లభించే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, అలాకాక తొందరపడి నిర్ణయం చేస్తే అభ్యంతరాలు పడవలసి వస్తుందని ముఖ్యమంత్రికి ఈ విషయాన్ని నిర్ణయం చేసే ముందే చెబుతామని రాష్ట్ర స్వకార్యమంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి నిన్న రాత్రి అఖిలభారత సహకార సప్తాహ సందర్భంలో మాట్లాడుతూ తెలియజేశారు.

రాష్ట్ర సహకార సంఘ భవనంలో జరిగిన ఈ సభకు శ్రీ కె. అమృతరెడ్డి అధ్యక్షత వహించారు.

సహకార సప్తాహమునకు వచ్చినవారికి జాయింట్ రిజిస్ట్రార్ (సహకార శాఖ) శ్రీ పి. వి. వర్మ స్వాగతం చెప్పారు. సాయంత్రం ఉత్సవాలను శ్రీ కోడాడ నారాయణరావు ప్రారంభిస్తూ, సహకారోద్యమాన్ని రైతులకు ఇంకా ప్రయోజనకారిగా తీర్చిదిద్దాలని, అధికారులు, అనధికారులు కలిసి రైతులకు ఈ ఉద్యమం ఉపయోగపడేటట్లు చేయాలని కోరారు.

మంత్రి శ్రీ తిమ్మారెడ్డి మాట్లాడుతూ రైతులు ఇప్పుడు బ్యాంకులద్వారా ఋణాలు పొందడానికి నానా అవస్థలు పడవలసి వస్తున్నదని, వాళ్లకు కావలసిన ఋణం సకాలంలో లభించేలా వడ్డీ వ్యాపారులు నిబంధనలను రైతులకు ఉపయోగపడే విధంగా అన్వయం చేసుకోవాలిగాని ఇబ్బంది పెట్టేటట్లు అర్థం చెప్పరాదన్నారు.

సహకార సంఘాల రిజిస్ట్రార్ శ్రీ ఎ. ప రామిరెడ్డి, రాష్ట్ర సహకార సంఘ కార్యదర్శి శ్రీ పి. రామసుబ్బారెడ్డి, సహకారోద్యమమును గూర్చి, అందలి సమస్యలను గూర్చి మాట్లాడారు.

పురపాలక సంఘాలకు షెడ్యూల్డ్ బ్యాంకులఅప్పులు

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు: శ్రీ హనుమయ్య వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, నవంబర్ 3 : రాష్ట్రంలోని 20 పురపాలక సంఘాలు షెడ్యూల్డ్ బ్యాంకులనుండి ఋణాలు తీసుకోడానికి వీలుగా ప్రభుత్వం ఒక ఉత్తర్వు జారీ చేసిందని, రాష్ట్ర పురపాలక సంఘ అధ్యక్షుల మండలి అధ్యక్షుడు, గుంటూరు పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ చేబ్రోలు హనుమయ్య తెలియజేశారు.

జీవితబీమా సంస్థనుంచి ఋణాలు రావడం ఆలస్యమవుతున్నందున ప్రభుత్వం పై విధంగా ఉత్తర్వు జారీ చేసినట్లు శ్రీ హనుమయ్య "ఆంధ్రపత్రిక" ప్రతినిధితో మాట్లాడుతూ పేర్కొన్నారు.

మొన్న ఇక్కడకు వచ్చిన ఆంధ్ర బ్యాంకు చైర్మన్‌తో శ్రీ హనుమయ్య సంప్రదింపులు జరిపారు.

గుంటూరులో సూపర్‌బజార్ ప్రస్తుతం ప్రాంతీయ గ్రంథాలయం ఉన్న భవనంలో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సుముఖంగా ఉందని శ్రీ హనుమయ్య చెప్పారు. గ్రంథాలయాన్ని, అదే భవనంలో ఉన్న మ్యూజియంను, గాంధి పార్కులోకి మార్పు చేయడానికి తమ అంగీకారాన్ని ప్రభుత్వానికి తెలియజేసినట్లు ఆయన వివరించారు.

డి. సి. ఎం. ఫుట్ బాల్

మళ్ళీ మహబ్‌లాల్ జట్టురే తప్పు

న్యూఢిల్లీ, నవంబరు 3 : డి. సి. ఎం. ఫుట్‌బాల్ పోటీలో సెమీ ఫైనల్స్‌లో బొంబాయికి చెందిన మహబ్‌లాల్ గ్రూప్ జట్టు 2—1 స్కోరుతో జలంధర్ జట్టు లీడర్స్ క్లబ్‌ను పడించి విజయం సాధించింది. గత సంవత్సరం కూడా మహబ్‌లాల్ గ్రూప్ జట్టు ఈ కప్పును గెల్చుకున్నది.

మద్రాసు, నవంబరు 3 : భారతి చలనచిత్ర మండలిని ఏర్పాటుచేయటంపట్ల చెన్నపురి సమాచార శాఖ నట్టుదలగా లేదని సినీప్రతినిధి వర్గాలద్వారా తెలుస్తున్నది.





బహిరంగ ప్రకటన

శ్రీ సి. ఎస్. ప్రభాకర్ మా యొక్కకలేకుండా మా ఆర్డరు పుస్తకము తనతో తీసికొనిపోయి, బిలర్ల వద్ద నగదు తీసికొని, రశీదులిస్తూ పై పుస్తకమును ఉపయోగించుచున్నాడు. ఈ వ్యక్తి మా కంపెనీ ఉద్యోగిగాదు. ఈతనితో కలిసి వ్యవహారము పెట్టుకొను బిలర్లు తమ స్వంత బాధ్యతతో కష్టనష్టములకు సిద్ధపడి వ్యవహరించి చేయగలరు. ఇందుకు మేము యిమాత్రము బాధ్యులుగాము అని యిందు నందు సంబంధముగల వారందరి. గుర్తింప కోరడమైనది. శ్రీ రఘోత్ ట్రేడింగ్ కంపెనీ, B/105E, మౌంట్ రోడ్, మద్రాస్—18.

దక్షిణ రైల్వే

ఎంప్లాయిమెంటు నోటీసు

నెం. SR/1/68

ఈ క్రింద వివరింపబడిన ఉద్యోగములకు షెడ్యూల్డు కులములు మరియు షెడ్యూల్డు తెగలకు చెందిన అభ్యర్థులనుండి నిర్ణీత ఫారములో 30—11—1968 లేదీ సా॥ 5 గంటలవరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. (అండమాన్ మరియు నికోబార్ దీవులకు చెందిన అభ్యర్థులు 15—12—1968 వరకు దరఖాస్తులు పంపవచ్చును.)

ఇతర వర్గములకు చెందిన అభ్యర్థుల దరఖాస్తులు గుర్తింపబడవు.

శేణిగరి I: లేబరేటరీ అసిస్టెంటు (మెకానికల్ బ్రాంచి) జీతం స్కేలు: రు. 110—200. ఒక ఖాళీ షెడ్యూల్డు కులమునకు. వయస్సు: 30—11—68 తేదీనాటికి 20 మరియు 35 యేండ్ల మధ్య. అర్హతలు: కమ్మర్షియల్ లేక మెటలర్జి మెయిన్ సబ్జక్టుగా సైన్సు డిగ్రీ లేక దానికి సమానము. మెటలర్జికల్ లేబరేటరీలో అనుభవముగల అభ్యర్థులకు ప్రాధాన్యత గలదు.

శేణిగరి II: ఫార్మసిస్ట్ గ్రేడ్ 'బి'. జీతం స్కేలు: రు. 130—240. రెండు ఖాళీలు (ఒకటి షెడ్యూల్డు కులము మరియొకటి షెడ్యూల్డుతెగ వయసు: 30-11-68 నాటికి 20 మరియు 35 యేండ్ల మధ్య. అర్హతలు: మెట్రిక్యులేషన్ లేక దానికి సమానము మరియు కాంపౌండరు సర్టిఫికేటు కలిగి యుంటూ, 1948 సెంట్రల్ ఫార్మసీ చట్టముక్రింద రిజిస్టరు చేసికొనుండవలెను. వాన్ మెట్రిక్యులేట్లు కూడా తమ సొంతికత వృత్తియందు పూర్తి అర్హతల గలిగి 1948 ఫార్మసీ చట్టముక్రింద రిజిస్టరై యున్నయెడల, వారుకూడా ఆలోచింపబడుదురు. ఈ ఉద్యోగములకు స్త్రీలుకూడా అర్హులు.

శేణిగరి III: స్టాఫ్ నర్సు (స్త్రీలు) జీతంస్కేలు: రు. 150—280. 13 ఖాళీలు. (నది షెడ్యూల్డు కులములకు మూడు షెడ్యూల్డు తెగలకు) వయస్సు: 30—11—68 నాటికి 20 మరియు 40 యేండ్ల మధ్య. అర్హతలు: మెట్రిక్యులేషన్ లేక దానికి సమానముగా పరీక్ష అలు పూండవలెను. జనరల్ నర్సింగ్ 'బి' సర్టిఫికేటు (ఇంగ్లీషునందు శిక్షణ పొందియుండవలెను.) పదవ సర్టిఫికేటుతో నర్సెస్, మిడ్‌వైఫ్ లేక హెల్త్ విజిటర్సు వగైరాల రాష్ట్ర ప్రభుత్వ చట్టముక్రింద రిజిస్టరు చేసికొనబడుటట్లు గుర్తింపబడిన పక్షంలో జారీ కాయబడినదై యుండవలెను. బి. ఎస్‌సి. నర్సింగ్) డిగ్రీ పొందియున్న అభ్యర్థులకు, అయా అభ్యర్థినియొక్క మెరిట్స్ ననుసరించి, రెండు అడ్వాన్సు ఇంక్రిమెంట్లు యివ్వబడును. అపరేషన్ థియేటర్‌లను, గ్రామ ప్రాంతములందు పొందిన అనుభవము అదనపు అర్హతగా గుర్తింపబడును. లోగడ అనుభవము కలిగి మరియు కుటుంబ బాధ్యతలు లేని అభ్యర్థినులకు ప్రాధాన్యత చూపబడును.

శేణిగరి IV: అసిస్టెంట్ కెమిస్ట్ (మెడికల్ బ్రాంచి). జీతం స్కేలు: రు. 150—300. ఒక ఖాళీ — షెడ్యూల్డు తెగకు. వయస్సు: 30—11—68 నాటికి 19 మరియు 35 యేండ్ల మధ్య. అర్హతలు: ఇంటర్మీడియేటు లేక దానికి సమానమైన పరీక్షయందు ఉత్తీర్ణత మరియు ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హైజీన్ మరియు పబ్లిక్ హెల్త్‌లాంటి గుర్తింపబడిన సంస్థలనుండి లేబరేటరీ టెక్నీషియన్ కోర్సు డిప్లమా పొందియుండవలెను. పాథలాజికలీ లేక బయోలాజికల్ లేబరేటరీయందు 1 యేడాది అనుభవము. లేబరేటరీ టెక్నీషియనుగా కోర్సుయందు డిప్లమా గల సైన్సు గ్రాడ్యుయేట్లకు ప్రాధాన్యం గలదు.

శేణిగరి V: సబ్ ఇన్‌స్పెక్టర్ — II గ్రేడ్ (కేడెట్). జీతం స్కేలు: రు. 130—212. (12 సంవత్సరాలలో ఇంక్రిమెంటు రు. 130 వంతున స్టేయింగ్ యివ్వబడును.) ఒక ఖాళీ — షెడ్యూల్డు తెగకు. వయస్సు: 30—11—68 తేదీ నాటికి 19 మరియు 29 యేండ్ల మధ్య. అర్హతలు: ఇంటర్మీడియేటు లేక దానికి సమానమైన పరీక్షయందు ఉత్తీర్ణత. యు.పి/హైయ్యర్ సెకండరీ లోగడ ఇంటర్మీడియేట్‌కు సమానంగా గుర్తింపబడు. 3 యేండ్ల డిగ్రీ కోర్సునందు మొదటి ఏడాది ఉత్తీర్ణత, ఇంటర్మీడియేట్‌తో సమానంగా గుర్తింపబడును.) (1) ఎన్. సి. సి. లేక ఇందుకు సంబంధించిన శిక్షణ మరియు (2) క్రీడలు, ఆటల పోటీలు/వ్యాయామ పోటీలయందు నేర్పుగల అభ్యర్థులకు ప్రాధాన్యము గలదు. పోలీసు శరీర స్థాయి: ఎత్తు 5'—6". ఛాతీ కొలతలు: నిస్తరించబడుట 30". విస్తరించిన అదనపు కొలత 1". ఎన్నుకోబడిన అభ్యర్థులు, తెలియజేయబడిన పోలీసు (యూనిఫారం కాలేజీల్లో యాజమాన్యం నందు శిక్షణ పొందవలెను. నిజాయితీగా శిక్షణ పూర్తి అయినతర్వాత అభ్యర్థులు II గ్రేడ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగములందు రూ. 130—212 పేలం స్కేలులో నియమింపబడెదరు.

ఖాళీల సంఖ్య తాత్కాలికం. ఇవి అనుకరమునుబట్టి మారుచుండును. ఈ ఉద్యోగములు తాత్కాలికములు. కాని, రిక్రూట్ కొనిన అభ్యర్థులు, అటుతరువాత ఖాళీలు ఉద్యోగములందు నియమింపబడగలరు.

పైన పేర్కొనబడిన ఉద్యోగములకు అవసరమైనప్పుడు వారి ప్రయాణములకు ఉచితంగా రైల్వే పాసులు యివ్వబడును. న్నుకొనబడిన అభ్యర్థులు రూల్సు ప్రకారం అలవెన్సులు పొందుటకు అర్హులు.

హెచ్చు సమాచారమితి తగ్గింపులు (ఎ) ఇండియాలోని లోగడ ప్రాంతి వలసలోని అభ్యర్థులు (అనగా మన్మతము కేంద్ర పాలిత ప్రాంతాలకి చెందిన ప్రాంతం వారికి మాత్రమే గాని లోగడ ప్రాంతివలసయైన చంద్రనగూరు వారికి వర్తింపబడదు) మొదట ప్రాంతి భాషలో తమ విద్యాభ్యాసం కొనసాగిన్నూ,—ఇండియాలోని లోగడ ప్రాంతి వలసలోని (నివసించుచుండిన) వారితోనూ తమ ప్రభవ దేశయందు ప్రాంతి భాషద్వారా విద్యాభ్యాసం చేస్తుండి, అటుపైన తరువాత పరీక్షలు ప్రాంతిభాషగాక యితర భాషలో పరీక్షలు వ్రాసి ఉత్తీర్ణులైనవారికి 5 యేండ్లువ్వను, (బి) రిజర్వ్‌డ్ స్థానాలకు 40 యేండ్ల వరకు వ్వను (సి) యుద్ధములో పని చేసిన సైన్యపు అభ్యర్థులకు వారు IIవ ప్రపంచ యుద్ధములో పనిచేసిన కాలమునకు అటు తరువాత చేసిన మిలిటరీ సర్వీసును కలసిన కాలం వరకు సరచు వివరములు తెలుపు సర్టిఫికేటు గజిటెడ్ ఆఫీసర్లు లేక మేజిస్ట్రేటు నుండి పొంది దాఖలుపర్చినయెడల పొందగలుగుదును. (డి) 3 యేండ్లవరకు (i) భారత పౌరులుగా వుండుటా సిలోనునుండి పంపబడిన సిలోన్‌నందుండు భారత హైకమిషనరువారు ఆవిధముగా సర్టిఫికేటు పొంది దాఖలుపర్చిన వారికిన్నీ (ii) భారతజాతికి చెందినవారుగా ఉండుటా యూరు ఆఫ్రికా దేశాలైన కన్యా, టాంగనీకా, ఉగాండా, మరియు జాంజిబార్‌నుండి (ఆ దేశములలో ఉద్యోగము నందుండిన వారితోపాటు) సరచు దేశములందలి రాజ్యాంగ మార్పులవలన యిండియాకు వలసవచ్చి యుండుటా, వారు ప్రస్తుతము నివసిస్తున్న ప్రాంతముమీద అధికారంగల జిల్లా మేజిస్ట్రేటునుండి తృప్తికరమైన నివేదనము దాఖలుపర్చినదల, అట్టివారికిన్నీ పాడిగింపబడును (ఇ) 50 యేండ్ల వరకు (i) తేదీ 1—1—1964 తరువాత కూర్చు పాకిస్థాన్ నుండి 1—1—1964 న లేక దరమిలా ఇండియాకు వలసవచ్చిన కాందిశీకులకు, దండకారణ్య ప్రాజెక్టు (టాన్‌సిట్ కాంప్ కమాండెంటునందండి గాని లేక, అభ్యర్థులు ప్రస్తుతముకు నివాసస్థానాలగా వుంటున్న ప్రాంతపు జిల్లా మేజిస్ట్రేటునుండిగాని, లేక వివిధ రాష్ట్రములందలి రిలీఫ్ కాంప్ కమాండెంటునుండిగాని, పొందిన సర్టిఫికేటు దాఖలుపర్చిన వారికిన్నీ (ii) తేదీ 1—6—63 న లేక అటుపైన బర్మానుండి ఇండియాకు వలసవచ్చిన వలసదారులు రంగూనునందలి ఇండియా ఎంబసీ నుండి పొందిన గుర్తింపు సర్టిఫికేటు దాఖలుపర్చినయెడల పాడిగింపబడును. గుర్తింపు సర్టిఫికేట్లు లేనివారు, తాము నివసించుచున్న ప్రాంతముపై అధికారముగల జిల్లా మేజిస్ట్రేటునుండి తాము బర్మానుండి వచ్చినవలసిన కాందిశీకులనియూ, తాము స్వంత రాష్ట్రమునందున్న అర్హతల ప్రకారమున్న (కాజువల్ లేబరర్లు సర్వీసు మినహా) వలసవారిగా పాడిగింపులు లేక మరి యేవిధమైన ప్రత్యేకతలకు అర్హులైన అభ్యర్థులు ఆ క్లెయిములకు తప్పనిసరిగా దరఖాస్తు ప్రారంభమునందలి మొదటిపేజీలో "పబ్లిక్ సర్వీస్"కి యెదురుగా సమాధానపర్చవలెను.

ఎన్నుకోబడిన ట్రెయినీలు తమ స్వాధీనంలోలేని పరిస్థితులలో తప్ప ట్రెయినింగు నుండి విరమించుకొనుటకు అనుమతింపబడరు మరియు వీరు ట్రెయినింగు పూర్తిచేసిన తరువాత భారీఉద్యోగములందు నియమింపబడినయెడల, అడ్మినిస్ట్రేషన్‌వారు కోరినచో, కనీసము 5 యేండ్లకాలము రైల్వే అడ్మినిస్ట్రేషన్‌నందు పనిచేయవలెను. ఈ నిబంధనలను అనుసరించుటకు తప్పినయెడల, ట్రెయినింగు ఖర్చులన్నింటిని అడ్మినిస్ట్రేషన్‌కు తిరుగు జమకట్టవలసి చేయబడును. అందుచేత ట్రెయినింగు ప్రారంభించుటకు ముందే వారు ఇండెమ్నిటీ బాండు/అగ్రిమెంటు యెడల ఒక సెక్యూరిటీని పై షరతులతో దాఖలుపర్చ కోరబడెదరు.

దరఖాస్తులు నిర్ణీతఫారములోనే దాఖలు చేయవలెను. ఈ ఫారములను రైల్వే సర్వీసు కమిషనునందైనవగా. ముఖ్యస్టేషను లందైనవగా 50 పైసలు స్వయంగా చెల్లించి పొందవచ్చును.

అభ్యర్థులు తమ దరఖాస్తులకు తాము ట్రావెల్ తీసికొన్న పాసిపోర్టు సైజు—అప్‌టుడేట్—ఫోటో తమ సంతకముతో జతపర్చవలెను. వయసు, విద్యార్హతలు మరియు సాంకేతికార్హతలు, ఇతర యోగ్యతలకు సదర్భములు తెలుపు సర్టిఫికేట్ల సర్టిఫైడ్ కాపీలను కూడా దరఖాస్తుతో జతపర్చి, సీనియర్ ఫోర్మన్ ఆఫీసు, (స్టాఫ్) జనరల్ మేనేజర్స్ ఆఫీసు, దక్షిణ రైల్వే, పెర్యాంబూరు, మద్రాస్—3 వారికి పంపవలెను. తమ స్వంత అడ్రసు మరియు స్థానములు (అనగా 20 పైసలు) గల కవరు తమ అప్లికేషనులో తప్పక జతపర్చిన అభ్యర్థులకు దరఖాస్తులు పంపుకొను అభరుతేదీకి దరిమిలా, కొంత తడువుకాలం తరువాత ఫలితములు వారి వారికి తెలియజేయబడును. ఇవి తప్ప, అభ్యర్థులతో గాని సంస్థలతోగాని యెట్టి ఉత్తర ప్రత్యుత్తరాలు, యే అభ్యర్థి యొక్క యెన్నిక లేక దెన్నిక కాకుండుటను గూర్చి వరుసపడవు. మీ ఆ ర్జీ/అభ్యర్థినిగా తన పేరు సిఫార్సు చేసుకొనుటకు ప్రయత్నించిన యెడల, వారు అనర్హులుగా చేయబడెదరు.

శ్రీకాకుళం జిల్లాలో తుఫాన్ వల్ల నష్టం

సోంపేట, నవంబర్ 3: ఇటీవల తుఫాను వల్ల శ్రీకాకుళం జిల్లాలోని సోంపేట, ఇచ్ఛాపురంతాలూకాలలో అనేకళ్ళు కూలిపోయాయి. సైనస్ బులిటిన్ వెనుకవుల రెగిపోయాయి. వేలాది ప్రజలు నిరాశ్రయులయినారు. కొబ్బరి, జీడి రాదితర తోటలు దెబ్బతిన్నాయి.

శ్రీయుతులు ఎం. నారాయణరావు (తాలూకా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు) ఎన్. రామస్వామి, (సోంపేట కాంగ్రెసు అధ్యక్షులు) శ్రీ విజయకుమార్ రథ్ పూర్ణ నీరయ్య తదితర తాలూకా నాయకులు సహాయ కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. స్థానిక నాయకులు ఉచితంగా బియ్యం బీదలకు సంపిని చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ బరియా సమాజ సోంపేట శాఖవారు అత్యవసర సమావేశం జరిపి తుఫాను బాధితులవద్దకు సానుభూతి వెలిబుచ్చారు. సోంపేట, ఇచ్ఛాపురం తాలూకాల ప్రజలకు సత్వరంగా సహాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరడానికి తీర్మానించారు.

విశాఖ రేడియో రిలే స్టేషను

విశాఖపట్నం, నవంబర్ 3: పురపాలక సంఘము సాధారణ సర్వసభ్య సమావేశము గత 31 సాయంత్రము జి. వి. రమణ అధ్యక్షతన జరిగింది. ఇప్పుడు పట్టణంలో వున్న "రిలే" రేడియో స్టేషనును ధారణ ప్రసారమును ఎక్కువ నేపే సర్వ సంపూర్ణమయిన స్టేషనుగా చేయాలని తీర్మానించారు. (స్వ.వి.)

EDUCATIONAL

Account Test: Andhra Pradesh-Questions/Answers; Summaries Are available for;- Subordinate Officers: Parts I, II; Executive Officers, P.W.D; Zilla Parishad Tests: Revenue Test Part I; And Criminal Judicial Tests (All Parts). Apply: Account Test Institute: Madras-8.

పుస్తకములు

5 పుస్తకముల సెట్టు రు 5 50
(1) కోక్కోకశాస్త్రం 2 సుప్రగాత్
( ) మంజరీ పద్మతుల (1) 8 అనువుగులు 5 రూపాయ పోటాల్పం ఒక్కొక్క పుస్తకం రు. 2/— పోస్టేజి, ప్యాకింగ్ ఉచితం. ఇంగ్లీషులో వ్రాయండి.

SULEKHA TRADERS
(WAT-7) Beat No. 13 Aligarh.

వేలము ప్రకటన

గుంటూరుజిల్లా పిట్టవానిపాలెం గ్రామములోని జిల్లా పరిషత్ హయ్యర్ సెకండరీ పాఠశాలలో పాతబడి విరిగిన ఫర్నీచరు సామగ్రి ది. 25—11—68 (నవంబరునెల) సోమవారము మధ్యాహ్నము రెండున్నర గంటలకు పాఠశాల ఆవరణయందు వేలము వేయబడును. కావున కావలసిన వారు వచ్చి పాడుకొనవలెను. (సం) ప్రధానోపాధ్యాయులు.

కావలెను.

లాల్‌బహదూర్‌శాస్త్రి ప్రాచ్య కళాశాల పై కళాశాలలో వ్యాకరణ విద్యాప్రవీణతరగతులకు పరిభాషేందుశేఖరము మొదలగు గ్రంథములను బోధింపగల పండితులు కావలెను. 10—11—'68 లోగా దరఖాస్తులు పంపుచు 11—11—'68 ఉదయం 10 గంటలకు దిగువ అడ్రసుకు సర్టిఫికేట్లతో తమ సొంత ఖర్చులతో హాజరు కావలయును. జీతము స్కేలు 250—400 ఇతర అలవెన్సులతో.

కట్టు, ప్రిన్సిపాల్, లాల్‌బహదూర్‌శాస్త్రి ప్రాచ్యకళాశాల, చినసింగడోలను, (వయా) చేజర్లు, పశ్చిమగోదావరిజిల్లా, ఆంధ్రప్రదేశ్

మచిలీపట్నమందలి సినిమా థియేటర్-విజయలక్ష్మిటాకీస్

అమ్మకపు నోటీసు

1956, కంపెనీల చట్టము విషయంలోను మరియు (లిక్విడేషన్‌లో నున్న) విజయలక్ష్మి టాకీస్ ప్రైవేట్ లిమిటెడ్, మచిలీపట్నం విషయములలోను

—సేలు నోట్లు సెలవు —

పై కంపెనీ దరఖాస్తు 4/68 లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆఫ్ జుడికేచర్ వారిచే 9—9—68 తేదీ గల ఆర్డరుతో నెం: 3 63, గల కంపెనీ దరఖాస్తు సమసరించి యీ క్రింది సంతకముదారులను పిటిటిషనరులు నందు లిక్విడేటర్‌లోనున్న విజయలక్ష్మి టాకీస్ (ప్రైవేట్) లిమిటెడ్, అని పిలువబడుచున్న కంపెనీయొక్క చర, స్థిర ఆస్తులను విక్రయించుటకై ఆఫీషియల్ లిక్విడేటర్‌కు యేలెంట్లుగా నియమించి యున్నారు. ఈ ఆస్తులన్నింటిని వారిట్టు అమ్మాలని యీందు మూలముగా ఆదేశించుచున్నాము.

పై కంపెనీ యొక్క ఆస్తులు అమ్మవలసిన వివరములు

1. మచిలీపట్నం పురపాలక సంఘపు పరిధిలో సర్వే నెం. 1 నందు గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన సినిమా థియేటర్ కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

2. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము.

3. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

4. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

5. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

6. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

7. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

8. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

9. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

10. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

11. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

12. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

13. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

14. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

15. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

16. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

17. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

18. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

19. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

20. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

21. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

22. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

23. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

24. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

25. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

26. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

27. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

28. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

29. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

30. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

31. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

32. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

33. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

34. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

35. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

36. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

37. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

38. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

39. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

40. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

41. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

42. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

43. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

44. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

45. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

46. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

47. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

48. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

49. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

50. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

51. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

52. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

53. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

54. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

55. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

56. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

57. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

58. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

59. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

60. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

61. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

62. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

63. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

64. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

65. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

66. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

67. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

68. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

69. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

70. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

71. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

72. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

73. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

74. పై కట్టడమునకు ఆనుకొని గల 1 ఎకరం 1 సెంటు స్థలము మీద నిర్మించిన 2 గదుల కట్టడము మరియు దానిలో గల సామగ్రి.

75. పై కట్టడమునకు ఆనుకొని గ

ఎరువుల ఉత్పత్తికి రు. 1403 కోట్లు

నాల్గవ ప్రణాళికలో కేటాయింపు

న్యూఢిల్లీ, నవంబర్ 3

నాల్గవ పంచవర్ష ప్రణాళికలో ఎరువుల రంగానికి 1403 కోట్ల రూపాయలు పెట్టుబడి వుంటుందని, దానిలో ప్రభుత్వరంగంలో 836.50 కోట్లు, ప్రయివేటురంగంలో 566.50 కోట్ల రూపాయలు వుండగలదనీ తెలుస్తున్నది.

నాల్గవ ప్రణాళికలో ఎరువుల రంగానికి 371 కోట్ల రూపాయల మేరకు విదేశీ మారకం అవసరం అవుతుందని గూడ అధికార లంచనాల వలన తెలుస్తున్నది.

అయిదవ ప్రణాళిక కాలంలో ఎరువుల రంగానికి750కోట్ల రూపాయలు పెట్టుబడి, దీనిలో 150 కోట్ల రూపాయల విదేశీ మారకం అవసరం కాగలదని అధికారుల లంచనా.

అనుకున్న ప్రకారం భారత ఎరువుల సంస్థ, ట్రైనాక్‌కుక్ ఎరువుల రసాయనాల సంస్థల నిర్మాణం పూర్తి అయి వుత్పత్తి కొనసాగితే వాటివలన 94 కోట్ల రూపాయల నిధులు సమకూరగలవని భావిస్తున్నారు. అందుచేత ప్రభుత్వ రంగంలో ఖర్చు చేయవలసిన 836.50 కోట్ల రూపాయలలోను 742.50 కోట్లను సమకూర్చుకొనవలసి వుంటుంది.

నాల్గవ ప్రణాళికాంతానికి (1973—74 కు) 36 లక్షల టన్నుల నత్రజని ఎరువు, 17 లక్షల ఫాస్ఫేట్ ఎరువులు వుత్పత్తి కాగలదని అంచనా వేస్తున్నారు. అయితే అప్పటికి 37 లక్షల టన్నుల నత్రజని, 17.3 లక్షల ఫాస్ఫేటు ఎరువు దేశంలో అవసరమవుతుంది.

1973—74 సంవత్సరానికి నత్రజని, ఫాస్ఫేటు ఎరువుల వుత్పత్తిలో స్వయం పోషకత్వం సాధించబడుతుందని భావిస్తున్నారు. అయితే అనుకున్న ప్రకారం కార్యక్రమాన్ని అమలు జరిపితేనే ఇది వీలవుతుంది.

నాల్గవ ప్రణాళికా కాలంలో ప్రభుత్వ రంగంలో మరో నాలుగు ఎరువుల కర్మాగారాలను నెలకొల్పాలని ప్రభుత్వం గట్టిగా భావిస్తున్నదని తెలుస్తున్నది. ఇవి : హల్దియా (1,60,00 టన్నుల నత్రజని ఎరువు వుత్పత్తి చేసే శక్తిగలది) కోర్బా (229000 టన్నులు) రామగుండం (229000) మరియు విస్తృత కర్మాగారం (1,60000 టన్నులు) ఈ నాలుగు కర్మాగారాలలో 778000 టన్నుల ఎరువులు వుత్పత్తి కాగలవని అంచనా, ఈ నాలుగు కర్మాగారాల నిర్మాణం 1969—70లో ప్రారంభిస్తే నాల్గవ ప్రణాళికలో పూర్తి అయ్యే అవకాశం వున్నది.

మరో మూడు ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రభుత్వం ఇదివరకే ఆమోదించింది. ఇవి 1972-73లో పూర్తి అయితే వీటివలన 26 లక్షల టన్నుల నత్రజని ఎరువు లభ్యమవుతుంది.

ఇది ఇలా వుండగా ప్రయివేటు రంగంలో నిర్మించవలసిన మరి కొన్ని కర్మాగారాల విషయం గూడ ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

—:o:—

అసభ్యతపై చర్యకు ప్రస్తుత చట్టాలు చాలు

డాక్టర్ బి. జి. పి. వివరణ

హైదరాబాద్, నవంబరు 3: అసభ్యతా సమస్యను ఎదుర్కొనడానికి ప్రస్తుతం ఉన్న చట్టం చాలునని పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఆత్మాజదు రావ్ నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

పుస్తకం లేదా పోస్టర్ రూపంలో అసభ్యతను ప్రదర్శించడానికి పాల్పడినవారిపై కేసు పెట్టడమన్నదే అవసరమని, అసభ్యత అంటే ఏమిటో న్యాయ స్థానాలు నిర్వచించగలవని ఆయన అన్నారు. అయితే సమాజంలో వస్తున్న పరిణామాల వల్ల అసభ్యత అనేదానికి అర్థం మారిపోతున్నదని కొంత కాలం క్రిందట అసభ్యంగా పరిగణింపబడినది ఈ నాడు అసభ్యం కాకుండా పోతున్నదని ఆయన వివరించారు.

సైన్స్‌క్లబ్ సభలో ప్రసంగిస్తూ, గ్రామీణ ప్రాంతాలలో బలహీన వర్గాలకు సంబంధించి యిటీవల జరిగిన నేరాలు 'మానవత్వానికే కళంక'మని, యిలాంటి పనులు చేసే వారికి వ్యతిరేకంగా ప్రజాభిప్రాయం సమీకరించడం కోసం యీ నేరాలకు బాగా ప్రచారం యిచ్చి పత్రికలు సరైన పనే చేసినవని ఆయన అన్నారు.

సాంఘిక వ్యతిరేక శక్తులతో పోలీసులు లాలూచీ అవుతున్నారన్న విమర్శను ప్రస్తావిస్తూ, యిది నిజమే అయితే చర్య గైకొనాలని శ్రీ జదురామ్ చెప్పారు.

నేరాలు గురించిన సమాచారానికి సంబంధించిన మొదటి వార్తలు మరీ అంతఖచ్చితంగా వుండవని కాని వాటిని న్యాయస్థానాలు ముఖ్యమైన పత్రాలుగా పరిగణిస్తాయిగనుక పోలీసులు సమాచారం విడుదల చేయడంలో కొంత వెనుక ముందాడారని ఆయన వివరించారు. (యు. ఎస్. ఐ.)

—:o:—

న్యూఢిల్లీ, నవంబరు 3: నవంబర్ ఆరవ తేదీనుండి నైరోబీయా ఉపాధ్యక్షుడు శ్రీ విలియమ్ ఆర్. టాల్బర్ట్ భారతదేశంలో అధికార పర్యటన జరుపుతారు.

ఆయన, ఆయన బృందం బొంబాయికి 6 వ తేదీన వస్తారు. నవంబర్ 10 న ఢిల్లీకి వెళ్లి మూడు రోజులు గడుపుతారు.

ప్రభుత్వ నిషేధం అములుకు తోడ్పాటు

డాక్టర్లకు ఎం. ఎల్. ఎ. టిఎస్. మూర్తి విజ్ఞప్తి

వరంగల్, నవంబర్ 3: ప్రభుత్వవైద్యులు ప్రయివేటు ప్రాక్టీసు చేయరాదని ప్రభుత్వం జారీ చేసిన వుత్తర్వును అమలు పర్చటంలో సహకరించవలసిందిగా వైద్యులకు డాక్టర్ టి. ఎస్. మూర్తి (ఎం. ఎల్. ఎ) నిన్న విజ్ఞప్తి చేశారు.

స్థానిక ఎం. జి. ఎం. వైద్యాలయంలో పేక్లినిక్‌కు ప్రారంభోత్సవంలో ప్రసంగిస్తూ వైద్య విద్యకు అయ్యే ఖర్చు ప్రజలు కట్టే పన్నుల ద్వారానే సమకూరుతున్నది కాబట్టి ప్రజాసేవయే లక్ష్యంగా పెట్టుకొనాలని వైద్యులను ఉద్బోధించారు.

పేక్లినిక్‌కు జిల్లా పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ ధర్మారెడ్డి ప్రారంభోత్సవం జరిపారు.

—:o:—

కొత్తగూడెం ప్రాజెక్టులో రెండు యూనిట్ల నిర్మాణం ప్రారంభం

భద్రాచలం, నవంబరు 3: కొత్తగూడెం జలవిద్యుత్‌కేంద్రం లోని మూడవ దశలోని రెండు యూనిట్‌లపై పనికి నిన్న ఎలెక్ట్రికల్ ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ శ్రీ పి. ఎస్. రెడ్డి పాల్వంచ వద్ద ప్రారంభోత్సవం చేశారు.

42 కోట్ల రూపాయలు ఖర్చు కాగలయీ విభాగానికి యీ సంవత్సరం 90 లక్షల రూపాయలు కేటాయించినట్లు ఆయన తెలిపారు.

1972—73 నాటికి యీ రెండు యూనిట్లు పూర్తి కాగలదని భావిస్తున్నారు. ఈ యూనిట్లు 110 మెగావాట్ల శక్తి గలిగి వుంటాయి. ఈ రెండు యూనిట్లు పూర్తి అయితే కొత్త గూడెం ప్రాజెక్టు మొత్తం శక్తి 450 మెగావాట్లకు పెరుగుతుంది.

సీలేరు వద్ద 42 కోట్ల రూపాయల ప్రాజెక్టు 1973—74 నాటికి పూర్తి అవుతుందని శ్రీ రెడ్డి చెప్పారు.

వరదసహాయకార్యక్రమాలకు ఒరిస్సాకు 50 లక్షలు మంజూరు

తాత్కాలిక సహాయంగా కేంద్రం ఇస్తున్నట్లు మంత్రి ప్రకటన

భువనేశ్వర్, నవంబరు 3: ఇటీవలి వరదల వలన దెబ్బతిన్న జాతీయ రహదారి (నెం.5)ను బాగుచేయటానికి, ఇతర సహాయ కార్యక్రమాలు నిర్వహించటానికి ఒరిస్సా ప్రభుత్వానికి కేంద్రం 50 లక్షల రూపాయలు తాత్కాలిక సహాయంగా మంజూరు చేసినట్లు కేంద్ర నిర్మాణాల సహాయ మంత్రి శ్రీ జగన్నాథరావు నేడు విలేకరులకు తెలిపారు.

ఒరిస్సాలో వరదలకు గురియైన గంజామ్, పూరీ జిల్లాలలో రెండుప్పర లోయలు సర్వటన అనంతరం శ్రీ జగన్నాథరావు నేడు ఇచ్చటకు తిరిగి వచ్చారు.

రాము ఢిల్లీ తిరిగి వెళ్లిన వెంటనే ప్రధానిని కలుసుకుని వరదల ధీభత్వం గూర్చి వివరించ గలమనీ, వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించవలసిందిగా శ్రీమతి ఇందిరా గాంధిని కోరగలమనీ శ్రీ రావు తెలిపారు.

అంతకు ముందు ఆయన ఒరిస్సా ముఖ్య మంత్రి శ్రీ సింగ్ దేవ్‌సు ఆయన భవనంలో కలుసుకుని వరదల సహాయ కార్యక్రమం గురించి చర్చించారు.

ఒరిస్సా వరదలో మరణించిన వారి సంఖ్య 57 కు పెరిగింది.

వరదలవలన కలిగిన తీవ్ర నష్టాన్ని పూడ్చటానికి వెంటనే 2 కోట్ల రూపాయలు అవసరమని శ్రీ జగన్నాథరావు అన్నారు.

ఒరిస్సా తుఫానువలనకలిగిన బలమైన్నట్టం లోతట్టుప్రాంతాలలోనికి జరిగినవీభత్సం గురించిన వార్తలు రాత్రిబాగా గడిచినకొద్దీ అందుతుండటంలో 55కు పెరిగినట్లు తేలింది.

అన్ని జిల్లాలలోకి పూరి జిల్లాలో అధికంగా జననష్టం సంభవించింది. ఆ జిల్లాలో 29 మంది, గంజాంజిల్లాలో 24 మంది, కటక్‌జిల్లాలో ఇద్దరు వుతిచెందారని తెలుస్తున్నది.

ఒరిస్సా సరస్సులో ఒక ఇసుక దిబ్బ ఎత్తుగా ఉంటే దానిపై దాదాపు 3 వేల మంది వరదలకు గురి అయిన ప్రజలు సహాయంకోసం నిరీక్షిస్తూ తాత్కాలికంగా తలదాచుకున్నారని తుకుకు తెలియవచ్చింది. శ్రీకాకుళం కేశాలుపురాదిజిల్లాలోఇంకానరజలతోచుట్టివేయబడివున్న 12 గ్రామాలతో సంబంధం ఏర్పడలేదనీ ఆ గ్రామాలకు ఇంకా సహాయం అందజేయవలసి వుందనీ అన్నారు.

గంజాం జిల్లాలో చికిటి, పత్రపూర్ బ్లాక్‌లలోని బాధితులకు ఇంకా సహాయ తరలించటం సాధ్యం కాలేదనికూడా ఆయన చెప్పారు. బాధితులకు అత్యవసర సహాయం అందించుటకోసం మరో రు. 5 లక్షలను రెవిన్యూ బోర్డు సభ్యుడు, సహాయ చర్యల కమీషనరు అయిన శ్రీ వి. రామనాథన్‌కు ప్రభుత్వం అందజేసింది.

తెలంగాణాలో మద్య నిషేధం

శ్రీ మాడపాటి విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబరు 3: ఇప్పటికీ తెలంగాణా ప్రాంతానికి మద్యనిషేధం విస్తరణ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉదాసీనతవహిస్తే, తమ లక్ష్యసాధనకు లహిపాయుత పద్ధతులను అవలంబించవలసిన బాధ్యత ప్రజలపై కలదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు' సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీ మాడపాటి హనుమంతరావు సూచించారు.

శ్రీ హనుమంతరావు ఒక ప్రకటనలో ఇలా పేర్కొన్నారు : "గోవాలో జరిగే ఏ. ఐ. సి. సి. సమావేశంలో మద్యనిషేధంపై చర్చ జరగగలదని, దీనిపై సభ్యులలో అభిప్రాయ భేదాలు కలవని తెలుస్తున్నది. భారతీయ సంస్కృతి ఆధ్యాత్మికపరమైనది, ఈ దేశం చాలా బీదది కూడా. అలాంటి దేశంలో స్వేచ్ఛగా మద్యపానానికి అనుమతించ వీలులేదు. మద్య నిషేధం రద్దుచేయడం మద్యపానం పాపం కాదని, సాంఘిక దురాచారం కాదని చెప్పడమే కాగలదు. అందువల్ల మద్యనిషేధాన్ని సమర్థించడం ప్రతి కాంగ్రెస్‌వాది బాధ్యత."

"ప్రతి భారత పౌరుడు మద్యపానాన్ని ఖండిస్తాడు. అందువల్ల మన ప్రజాస్వామ్యంలో మద్యనిషేధ శాసనాలు చేయడం అవసరం. రాజకీయపక్షాలు దీనికి వ్యతిరేకించరాదు. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు అయిన 12 సంవత్సరాల తర్వాత కూడా తెలంగాణా ప్రాంతంలో మద్యనిషేధం ప్రవేశపెట్టకపోవడం విచారకరం."

ఘటకేశర్ హత్య కేసులో నలుగురికి మరణ శిక్ష

ముగ్గురు ముద్దాయిల విడుదల : అదనపు సెషన్స్ జడ్జి కామేశ్వరరాజు తీర్పు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాదు, నవంబరు 3:

ఘటకేశర్ హత్యకేసులో నలుగురు ముద్దాయిలకు మరణశిక్ష విధిస్తూ అదనపు సెషన్స్ జడ్జి శ్రీ కామేశ్వరరాజు నిన్న తీర్పు చెప్పారు. మిగిలిన ముగ్గురు ముద్దాయిలను జడ్జి విడుదల చేశారు.

తుంగారిపాండు, కె. బాలరాజు, ఎస్. కోటేశ్వరరావు, బి. సరసయ్య అనే నలుగురు ముద్దాయిలకు మరణశిక్షవిధించబడింది. ఈ శిక్షను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు భాయం చేయవలసి వుంది.

సయ్యద్‌గౌస్, కె. పేరయ్య, ఎస్. శివయ్య అనే ముగ్గురు ముద్దాయిలు విడుదల అయ్యారు.

హైదరాబాద్‌జిల్లా మక్త గ్రామానికి చెందిన భూస్వామి రామచంద్రారెడ్డి 1968 మే 5వ తేదీన తన పొలంనుంచి తిరిగి వస్తుండగా ముద్దాయిలు ఆయనపై కర్రలు, గొడ్డళ్ళు మొదలయిన ఆయుధాలతో దాడి జరిపారనీ, ఆయన శరీరంపై పెట్రోలు పోసి తగలబెట్టారనీ ప్రాసిక్యూషన్ వాదం.

హత్యగావించబడిన రామచంద్రారెడ్డిపై, కృష్ణారెడ్డి అనే మరొకరికి మధ్యగల శత్రుత్వమే ఈ నేరానికి ప్రేరణగా పనిచేసిందనీ, ముద్దాయిలు కృష్ణారెడ్డి పక్షానికి చెందినవారనీ కూడా ప్రాసిక్యూషన్ వారు పేర్కొన్నారు.

ప్రాసిక్యూషన్ తరపున 26 మంది సాక్షులను, ముద్దాయిల తరపున ఇద్దరు సాక్షులను విచారించడం జరిగింది. ఒక ముద్దాయి తప్పించుకు తిరుగు తున్నాడు. నేరపరిశోధక శాఖవారు ఈ కేసును గూర్చి దర్యాప్తు జరిపారు.

—:o:—

హైదరాబాద్, నవంబరు 3 : వర్షాకాలంలో జరిగే హైదరాబాద్ గుర్రప్పందేలలో చిరకి రోజున వచ్చే ఆదాయాన్ని పోలీసు సంక్షేమ నిధికి ఇవ్వాలని గుర్రం పందేం అధికారులు నిర్ణయించినట్లు పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఆత్మజయరామ్ నిన్న విలేకరులతో చెప్పారు.

రాష్ట్రంలో నిఘా బృందం దాడులు

నాలుగువేల క్వింటాళ్ళ ఆహారధాన్యాల స్వాధీనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 3: నిఘా బృందంవారు గతనెల చివరివారం రాష్ట్రంలో జరిపిన దాడులలో 4150 క్వింటాళ్ల తిండిగింజలను స్వాధీనం చేసుకున్నారని ప్రధానాధికారి శ్రీ జి. గురునాథరావు చెప్పారు. స్వాధీనం చేసుకున్న సరుకు రూ. 3.51 లక్షల విలువగలది. ఈ సందర్భంలో 45 మందిని అరెస్టుచేశారు.

హైదరాబాద్‌నగరం, సర్గోంధ, నిలుటూరు, నెల్లూరుజిల్లాలో నలుగురిని అరెస్టు చేసి లైసెన్సు లేకుండా వ్యాపారం చేస్తున్నందున 342 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

అనంతపురం, చిత్తూరు, సర్గోంధ, నెల్లూరు, గుంటూరు, మెదక్‌జిల్లాలలో జరిపిన దాడులలో 15 మందిని అరెస్టు చేశారు. వారి లెక్కలు సరిగా లేవు. లెక్కలలోని ఆహారధాన్యాలు నిల్వ ఉన్నాయి. 1644 క్వింటాళ్ల ఆహారధాన్యాలను స్వాధీనపరచుకున్నారు. కేసులు చట్టాన్నుసరించి నమోదయినాయి.

సరిహద్దులలో దొంగ రవాణా సాగిస్తున్నందుకు అనంతపురం, కర్నూలు, నిజామాబాద్, ఆదిలాబాద్‌జిల్లాలలో 24 మందిని అరెస్టుచేశారు. 124 క్వింటాళ్ల తిండిగింజలను స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్రంలోపల 18 ఒంటెలనుకూడా స్వాధీనం చేసుకున్నారు.

పబ్లిక్ డ్రాక్టు మార్కెట్ చిత్తూరులోను నిజామాబాద్‌లో ఇద్దరు వర్తకులను అరెస్టుచేశారు. రూ. 8550 లు విలువగల 170 టిన్నుల వనస్పతిని వారివద్ద స్వాధీనం చేసుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆహారధాన్యాల ఉత్పత్తుల ఉల్లంఘించినందుకు గుంటూరులో ఇద్దరికి రూ. 350 లు జరిమానా విధించారు.

విద్యా పరిశోధన మండలి పోటీలు

బహుమతిపొందిన సలుగురు ఆంధ్ర అధ్యాపకులు

న్యూఢిల్లీ, నవంబరు 3: జాతీయ విద్యా విషయక పరిశోధన, శిక్షణ మండలి1967—68 లో నిర్వహించిన "సెమినార్ రిటింగ్స్" అఖిలభారత పోటీలో హయ్యర్ సెకండరీ పాఠశాలలకు చెందిన 25 మంది ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు సగటు బహుమతులు గెలుచుకున్నారు.

మొదటి బహుమతి గెలుచుకున్న లొమ్మిది మంది ఉపాధ్యాయులకు రు. 750లు చొప్పున రెండవ బహుమతి పొందిన ఎనిమిది మంది ఉపాధ్యాయులకు రు. 500 — లు చొప్పున మూడవ బహుమతి సంపాదించిన ఎనిమిది మంది ఉపాధ్యాయులకు రు. 250 — లు చొప్పున అభినందించబడుతుంది.

బహుమతులు గెలుచుకున్నవారిలో ఈ దిగువ ఉపాధ్యాయులు ఆంధ్ర ప్రదేశ్‌కు చెందినవారు: శ్రీయుతులు చి. డి. సత్యానందం, (మొదటి బహుమతి— కర్నూలు) పి. సంబందయ్య (రెండవ బహుమతి— అనంతపురం), బి. మాధవరావు (మూడవ బహుమతి— హైదరాబాద్), ఎ. సత్యనారాయణమూర్తి (మూడవ బహుమతి— నిడదవోలు).

కృష్ణా జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన

హైదరాబాద్, నవంబరు 3: ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నవంబరు 16న బయలుదేరి విమానంలో విజయవాడ చేరుకుంటారు. ఆయన గుడివాడ హెచ్చిమియో పతి కళాశాలను సందర్శిస్తారు. కన్యకాపరమేశ్వరీ చౌల్ట్రీలో కళ్యాణమండిరాన్ని ప్రారంభిస్తారు. మచిలీపట్నంలో కీ.శే. రామయ్యనాయుడు విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు.

నర్సాపుర గుంటూరు అన్నపత్రం శత వార్షికోత్సవాల్లో పాల్గొంటారు. అదే రోజు మధ్యాహ్నం ఆయన హైదరాబాద్‌కు విమానంలో తిరిగి పోతారు.

ఐరోపాకు చేనేత వస్త్రాల ఎగుమతి

కోటా వినియోగానికి చర్యలు: పర్యటించి వచ్చిన బృందం సూచనలు

న్యూఢిల్లీ, నవంబరు 3 : ఐరోపా సమిష్టి విపణి దేశాలలో చేనేత వస్త్రాల వ్యాపారాన్ని అభివృద్ధి పరచుకొనేందుకు, మంచి ధరలు రాబట్టుకొనేందుకు ఎగుమతి వ్యాపారస్తుల సంఘాన్ని ఒకటి ఏర్పాటుచేయాలని ప్రభుత్వం పనపుపైన పత్రిను ఐరోపాలో పర్యటించి వచ్చిన చేనేత పరిశ్రమ ప్రతినిధివర్గం సిఫార్సు చేసింది.

1968—69 ఐరోపా సమిష్టి విపణి దేశాలు ఎలాంటి సుంకాలు విధించకుండా 10 లక్షల డాలర్లు విలువచేసే చేనేత నూలు వస్త్రాలు, మరో 10 లక్షల డాలర్లు విలువచేసే చేనేత సిల్క్ వస్త్రాలు దిగుమతి చేసుకొనడానికి ఇచ్చిన కోటాను వినియోగించుకొనేందుకు తీసుకొనవలసిన చర్యలను పరిశీలించడానికి ఈ ప్రతినిధివర్గాన్ని పంపడం జరిగింది.

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్.కె. సంబంధన్ ఈ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించారు. వస్త్రాల నాణ్యతను కాపాడి, ఆకర్షణీయమైన రంగులు, డిజైన్లు ప్రవేశపెట్టడానికి కట్టుదిట్టమైన కృషి జరిపినట్లయితే, ఈ కోటాను వినియోగించుకొనడం కష్టమేమీ కాదన్న అభిప్రాయంలో ప్రతినిధివర్గం తిరిగి వచ్చింది.

కొందరు ఎగుమతి వ్యాపారస్తులు ఒకే రకం వస్త్రాలకు, ముఖ్యంగా చేనేత సిల్క్ వస్త్రాలకు రక రకాల ధరలు తెల్పడం వల్లను, నాసిరకం వస్త్రాలు సరఫరా కావడం వల్లను పశ్చిమ ఐరోపాలో భారతదేశం చేనేత వస్త్రాల ఎగుమతి వ్యాపారానికి "బాగా పోని" కలిగినట్లు ప్రతినిధివర్గం గమనించింది. అందువల్లనే 1967, 1968 సంవత్సరాలలో ఐరోపా సమిష్టి విపణి దేశాలకు చేనేత వస్త్రాలు ఎగుమతి చేసిన వ్యాపారస్తులతో ఒక సంఘాన్ని ఏర్పరచాలని అది సూచించింది.

—:o:—

జంటనగరాల వాలీబాల్ అసోసియేషన్

హైదరాబాద్, నవంబరు 3 : వాలీబాల్ అసోసియేషన్ కొత్తది ఒకటి ఇక్కడ శ్రీ ఎం. ముజీబుద్దీన్ అధ్యక్షులుగా, శ్రీ ఆర్.యు. డికర్ ఉపాధ్యక్షులుగాను, డాక్టర్ నందన్ సింగ్ కార్యదర్శిగాను, శ్రీ గోసాలావారి, సంయుక్త కార్యదర్శిగా ఏర్పాటయింది.

హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల వాలీబాల్ సంఘమని దీనికి పేరు పెట్టారు. ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ అసోసియేషన్‌కు అనుబంధం కోసం ఈ కొత్త సంఘం ప్రయత్నిస్తున్నది.

శ్రీహరికోటవద్ద ఉపగ్రహ ప్రయోగకేంద్రంఏర్పాడేసూచన

త్వరలో అణుశక్తి సంఘాధ్యక్షుని నిర్ణయం

హైదరాబాద్, నవంబరు 3

తుంబా వద్దగల రాకెట్ ప్రయోగ కేంద్రం కంటే పెద్దదిగా ఉండే ఉపగ్రహ ప్రయోగ కేంద్రం ఒకటి నెల్లూరు జిల్లాలో శ్రీహరికోట వద్ద ఏర్పాటు కావచ్చునీ, ఈ విషయమై కొద్ది రోజులలో ఒక నిర్ణయం వెలువడవచ్చునీ తెలిసింది

ఈ కేంద్రానికి కావలసిన భూమిని ఉచితంగా ఇవ్వడానికి, ఇతర సదుపాయాలు కల్పించడానికి రాష్ట్రప్రభుత్వం సంసిద్ధత తెలిపింది. అణుశక్తి సంఘం కోసం కొంత ప్రైవేటు భూమిని సేకరించి ఇవ్వడానికికూడా అది అంగీకరించింది.

ఈ స్థలాన్నిగాని, లేదా పక్కనున్న రాష్ట్రంలోని పులికట్ సరస్సు ప్రాంతంలోని స్థలాన్నిగాని ఎన్నుకుంటూ అణుశక్తి సంఘం అధ్యక్షుడు శ్రీ విక్రమ్‌సారాభాయ్ తమ నిర్ణయాన్ని ప్రకటిస్తారు.

విజ్ఞాన శాస్త్ర పరిశోధనకు ఉపకరించే ఉపగ్రహాలను తక్కువ ఎత్తుకు ప్రయోగించడమే లక్ష్యంగాగల ఈ కేంద్రం అయిదు సంవత్సరాలలో ఏర్పడుతుంది.

ఇప్పుడు తలపెట్టిన ఉపగ్రహ కేంద్రానికి తుంబా కేంద్రానికి మధ్యే మూడు కిలోమీటర్ల విస్తీర్ణం చాలదనీ, దానికి 16 కిలోమీటర్ల ప్రాంతం కావలసి ఉంటుందనీ శ్రీ సారాభాయ్ నిన్న తిరువేంద్రంలో తెలిపారు. భూమి పరిభ్రమణానికి అనుకూలంగా వుంటుంది కాబట్టి ఈ కేంద్రాన్ని రూర్బుకోస్తాలో నెలకొల్పడం వాంఛనీయమనికూడా తెలియజేశారు.

ఈ కేంద్రాన్ని ఇతర దేశాలుకూడా వినియోగించుకునే వీలు ఉంటుంది. అంతరిక్ష పరిశోధనకు కావలసిన రాకెట్లు తయారు చేయడానికి ఇది పూచుకోవచ్చు. దీని చుట్టుపట్ల ఎలెక్ట్రానిక్స్ పరిశ్రమలు వృద్ధిచెందగల అవకాశంకూడా లేకపోలేదు.

—:o:—

మద్రాసుకు కావేరీ జలాల సరఫరా

మూడు సంవత్సరాల్లో పథకం పూర్తి

మద్రాసు, నవంబరు 3 : మద్రాసు నగరానికి వంచినీటి సరఫరాను అభివృద్ధి చేయటానికై కావేరినదినుండి నీరు కొనివచ్చే పథకం రాగల మూడు నెలల్లో పూర్తి కాగలదని రాష్ట్ర పనుల శాఖామంత్రి శ్రీ కరుణా నిధి పేర్కొన్నారు.

ఈ పథకానికి ప్రణాళికా సంఘం ఆమోదం తెలిపింది. దక్షిణ ఆర్కాట్‌జిల్లాలో కావేరీ నదీ జలాలను వీరనం సరస్సులోనికి తరలించి అక్కడినుంచి 136 మైళ్ల పంపులద్వారా మద్రాసుకు తరలించాలని ఈ పథకం రూపొందించారు.

సిటీ బస్సులలో టికెట్ లేని ప్రయాణీకులు

పట్టివేతకు హైదరాబాద్‌లో ఆర్. టి. సి. చర్య

హైదరాబాద్, నవంబరు 3 : బంట నగరాలలో సిటీ బస్సులలో టికెట్లు లేకుండా ప్రయాణం చేసేవారిని పట్టుకొనేందుకు రోడ్డు రవాణా సంస్థ ఉద్యమం ప్రారంభించింది. టికెట్లు లేకుండా ప్రయాణం చేస్తూ పట్టుబడిన వారు ఆంధ్రప్రదేశ్ మోటారు బండ్ల చట్టం క్రింద 100 రూపాయలు జరిమానా చెల్లించవలసి వుంటుందని రోడ్డు రవాణా సంస్థ నోటీసులు కూడా జారీ చేసింది.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ.7_00 మ. 1_50, రా.7_00. ఆంగ్లంలో వార్తలు: ఉ. 6_40. 8_00 మ. 1.30, రా. 6_00 రా. 8_00

మ:—2.00 శాస్త్రీయసంగీత 2.20 రా:—8.30 శాస్త్రీయ సంగీత 9.00 చిత్రపటసీ 10.00 శాస్త్రీయ సంగీత 10.30 జనగణమన.

మంగళవారం, నవంబరు 5

హైదరాబాద్ - ఎ

(400.4 మీటర్లు)

ఉ:—6.30 సంప్రదాయం 6.40 భక్తి రంజని 7.15 విజయవాడ వరి 7.45 సంకీర్తనం 7.55 హార్మోనియం 8.30 బాల సంప్రదాయం.

మ:—12.30 రాష్ట్రపతి కార్యక్రమము 1.00 వనితావాణి 1.40 చిత్రగీతి.

సా:—5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామస్థుల చదువుకోగల్గే 7.15 పద్యపఠనం 7.30 చిత్రగీతి 8.00 మీరు కోరిన పాటలు 8.30 బాలసంప్రదాయం 9.15 భక్తిసుడి రవి 9.30 పాశ్చాత్య కార్యక్రమం 10.40 జనగణమన.

హైదరాబాద్ - బి

కడప (333.3 మీటర్లు)

విశాఖపట్నం (322.6 మీటర్లు)

సా: 5.55 నుండి రా: 10.40 వరకు

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ:—6.00 సంప్రదాయం 6.10 భక్తి రంజని 6.45 హార్మోనియం 7.15 లలితగీతాలు 7.45 సంగీతవిద్వాన్.

మ:—12.30 రాష్ట్రపతి కార్యక్రమము 1.00 వనితావాణి

సా:—5.55 స్థానిక ప్రకటనలు 6.15 పురాణకాలక్షేపం 6.30 కర్నాటక 7.15 పంట పేరులు 8.00 లలితసంగీతం 8.30 భక్తిసుడి రవి 8.40 ప్రత్యేకసంగీత 9.30 హైదరాబాద్ వరి 10.35 జనగణమన.

మద్రాసు-ఎ

(416.7 మీటర్లు)

ఉ:—6.00 సంప్రదాయం 6.45 సంగీతాభ్యాసం 7.30 పాటలు 8.45 టి. ఎస్. బాలసుబ్రహ్మణ్యశాస్త్రి 8.45 నీలమంచం 9.15 నీవు 9.45 గాత్రం 10.30 హిందూస్థానీ వాద్యం.

మ:—12.00 నీవు 12.30 పాటకాలు 1.30 వాద్యసంగీత 1.45 చిత్రగీతం

సా:—6.30 నీవు, గేయవాద్యం 6.45 చిత్రగీతం 8.45 పాటకం 9.15 పాటలు 11.00 జనగణమన.

1969 లో మీ అదృష్టము

మీరు మీ పుట్టినరోజుకు ఏ పువ్వును పెడుతారో తెలుపుతూ, మీ అదృష్టము తెలుపుతాము. మీరు మీ జీవితంలో ఎదుర్కొనే ముఖ్య సమస్యలు ఆరోగ్యం, వ్యాపారంలో లాభ నష్టాలు, ఉద్యోగం, ప్రేమ & వివాహాలు, విద్య, ప్రయాణం, ధనం, మీ పాత జీవిత సంఘటనలు

మరియు మీ నక్షత్రాలు శాంతిచేసుకొనే విధానములు రు. 1—25 లకే పంపెదము. పూర్తి జీతము. ఇబ్బంధాదిపత్రికి పెంచగలరు.

PT. DEV DUTT SHASTRI
RAJ JYOTSHI (A.P.M)
P. B. 86. JULLUNDUR CITY

UNICHIX

జెకోస్లవేకియాకు చెందినట్టి ఒక్క దినం వయసైన హైబ్రిడ్

సాలుకు 260 గుడ్లు వరకు ల్యాయకోనిడ్ & పల్మనిల్లా రెండూ గుడ్లు పెట్టునట్లు పెంచబడినది. పరిదు ఒక్కదినం వయస్సైన పుల్లెట్స్ హైదరాబాద్ ప్రయాణానికి సన్నాహమవుతున్నవి. ప్యాకింగ్, రాబ్రిసేషన్, ఫర్వార్డింగ్ & ఎక్స్‌పైండ్ అంతాకలిసి — ఒకటికి ధర: రూ. 3—15.

అమ్మకపు పన్నులేదు. వెంటనే బుక్ చేసుకోండి.

UNICHIX
11/2, miles, Delhi Gurgoan Road,
New Delhi - 37.

మీ బిడ్డలో ఈ లక్షణాలు కనిపిస్తే
- పొట్ట ఉబ్బుట
- ఆకలి లేకపోవడం
- రో జ్వరం
- విరేచనం సరిగా కాకపోవడం, మొదలైనవి

లివర్ వ్యాధి అని అనుమానించండి వెంటనే చికిత్స చేయండి

జమ్మివారి లివర్‌క్యూర్

ఇది పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధుల చికిత్సకు సుప్రసిద్ధమైనది

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్ హెడ్ ఆ

తెలంగాణాకు వౌన ప్లానింగ చట్టం

మంత్రి చెంచు రామానాయుడు వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 3 : ఆంధ్రప్రదేశ్ టవున్ ప్లానింగ్ చట్టం తెలంగాణా ప్రాంతానికి విస్తరించ సంకల్పించినట్లు పురపాలక శాఖ మంత్రి శ్రీ ఎన్. చెంచురామానాయుడు పేర్కొన్నారు.

పట్టణాలకు గృహవసతులు రూపొందించడానికీ, క్రమబద్ధంగా పట్టణాభివృద్ధికి ఈ చట్టంలో అవకాశం ఉంది.

ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ సంస్థవారి ఆతిథి గృహానికి మొట్ట మొదటి సాయంత్రం అయన శంకుస్థాపన జరిపారు. నగరంలో మురికివాడలలో కాలనీల నిర్మాణం జరగాలన్నారు. నిధులు ఉన్నప్పుడు జిల్లాకు, తాలూకా పట్టణాలకు సంస్థ కార్యకలాపాలు విస్తరించాలన్నారు.

నగరంలో ఒక పద్ధతిగా అదుపులో గృహ నిర్మాణం సాగడానికి హైదరాబాద్ నగర అభివృద్ధి సంస్థను నెలకొల్పాలని రెవిన్యూమంత్రి శ్రీ వి.వి. రాజ సంస్థవారి పేదల ఆంతస్థుల గృహ పథక భవన పథకం ఆవిష్కరిస్తూ పేర్కొన్నారు.

నగరం నేడు తీరుబెన్నులులేకుండా పెరుగుతున్నదన్నారు. నగర పరిసరాలలో చిన్న చిన్న పట్టణాలు ఏర్పాటు కావాలన్నారు.

చాంద్రాయణగుట్ట సమీపంలో అయిదు వందల ఎకరాలలో 25 వేలమంది ఎం.ఐ.జి. లకు ఒక చిన్న పట్టణం ఏర్పాటుచేయ దలచారన్నారు. గృహ నిర్మాణం ఖర్చు తగ్గాలన్నారు.

జంటనగరాలలోని మధ్య రకం ఆల్పాదాయవర్గాలకోసం సంస్థవారు ఇంతవరకు మూడువేల గృహాలను నిర్మించినట్లు అధ్యక్షులు శ్రీ ఎ. రామచెట్టి చెప్పారు. వర్షమాన సంవత్సరంలో వేయి గృహాల నిర్మించడం కార్యక్రమంగా పేర్కొన్నారు.

జంటనగరాలలోని గృహ సమస్య పరిష్కారానికి ఏడు వేల గృహాల నిర్మాణం కావలసి ఉందన్నారు. అవసరమైన గృహాల నిర్మాణానికి గృహాల సెస్సు విధించాలని ఆయన సూచించారు.

సంస్థ సభ్యులు శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు వందనసమర్పణ చేశారు.

ఆజాద్ హింద్ ప్రభుత్వం రజతోత్సవాల సందర్భంలో అక్టోబరు 21 న హైదరాబాద్‌లో బేంద్రజాలికతో సాంస్కృతిక ప్రదర్శనం పోటీలు జరిగాయి. గెలుపొందినవారికి ముఖ్యమంత్రి నీలంసంజీవరెడ్డి శ్రీమతి రాధమ్మ బహుమతులు ప్రదానం చేశారు.

వాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టర్ "ఎస్ కార్ట్ 68" రు. 320 నెం.గల (సభ్యత 3 బ్యాండ్, ఆల్ వేవ్స్, పోర్టబుల్ (ట్రాన్సిస్టర్‌ను నెలకు రు. 10 వంతున చెల్లించేదత్తిన పొందండి. ప్రతి గ్రామమునకు, నగరమునకు పంపగలము. Japan Agencies (AP-M-10) P.B. 1194, Delhi—6.

హోమియోపతి

ఇంగ్లీషులోమాతలుగంతోను హోమియోపతి వైద్యంపై పోస్టల్ ట్యూషన్ ఇవ్వగలము. వైద్యంచేయుటకును, ప్రభుత్వమువారి 'B' సర్టిఫికేట్ సంపాదించ పంపిన్చులగుటకును ఇదియొక్కటి ఉపయోగమైనది. వివరములుగల తెలుగు ప్రాస్పెక్టస్ కొరకు ఈ దిగువ యడ్రసుకు వ్రాయండి.

ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ

8, స్ట్రింగర్‌పేట్, మద్రాసు—1.

పాదాలలో మేకులా?

చింతపడవద్దు

పాదాలలోని మేకలను వేళ్లతో పొగట్టి స్వస్థపరచు సైపొగమందు. వెల రు. 3/- వి.పి. యుగాక లేక వి.పి.పి. ద్వారా పొందవచ్చును.

శ్రీ అంబికా మెడికల్ హాల్

నెం. 300, 19, కుమరన్నముదలి స్ట్రీ, (మౌంట్ రోడ్ ఎదురు) మద్రాసు—1. ఫోన్: 37533.

పురపాలక సంఘం చట్టం అనువాదాలు

డబ్బుకోసం హైదరాబాద్ కమీషనర్ అభ్యర్థన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 3 : పురపాలక సంఘం చట్టం, బైలాలు, నిబంధనలు తెలుగు, ఉర్దూలోకి తర్జుమా చేయడానికి అయ్యే ఖర్చులకోసం రూ. 11,480 మంజూరుచేయవలసినదిగా స్థానాల సంఘాన్ని పురపాలకసంఘం కమీషనర్ కోరారు.

కాప్టేషన్ నిధులనుంచి తెలుగు, హిందీ, ఉర్దూ అనువాదాలు చేయించవలసిందిగా తీర్మానం ద్వారా స్థానాల సంఘాన్ని కోరారు.

ప్రస్తుత పురపాలక సంఘం చట్టంలో అనేక మార్పులు తేవాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలియవచ్చింది.

భారత్ హెవీ ఎలెక్ట్రికల్స్ లిమిటెడ్

యూనిట్ : స్విచ్‌గేర్

(భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ)

రామచంద్రపురం, హైదరాబాద్ 32

ప్రకటన నెం. SG/23 తే. 30-10-68

కేటగిరి, జీతంస్కేలు, 1.12.68 నాటికి గరిష్ఠ వయోపరిమితి — కనీస అర్హతలు ఉండవలసిన అనుభవము.

కాంట్రాక్ట్ అసిస్టెంట్ రు: 210—10—290—15—320—ఇబి—15—425 — ఇండియా లేక లండన్ యొక్క కాస్ట్ అండ్ వర్క్స్ అకౌంట్సు ఇన్‌స్టిట్యూట్ యొక్క ఇంటర్మీడియట్ పరీక్ష అర్హత ఉత్తీర్ణులై యుండవలెను. కామర్సు, సైన్సు లేక ఆర్ట్సులో యూనివర్సిటీ డిగ్రీపరీక్ష యుండుటకోరతగినది. భారీ పరిశ్రమల సంస్థ / ప్రభుత్వ వర్క్‌షాపు/ఫ్యాక్టరీయందు కాస్టింగ్ డిపార్టుమెంటులో అనుభవముగలవారికి ప్రాధాన్యత చూపబడును.

వయసు .... 1—12—1968 నాటికి 35 సం.లు లోపు.

జీతముతో పాటు అదనంగా ఎప్పటికప్పుడు నిర్ణయించబడు అలవెన్సులు, సెలవులు, లీవ్ ట్రావెల్ కన్సెషనులు, ప్రావిడెంటుఫండు, వైద్య సౌకర్యములు వగైరాలు మరియు అడ్డెర్సెంస్ పద్ధతిమీద (అభిలషిత యెడల)కంపెనీ క్వార్టర్సువగైరా అనుబంధములు కలవు. షెడ్యూలులు, షెడ్యూలు సరుకులు, మరియు 1—1—1964 తర్వాత తూర్పుపాకిస్తాన్ నుంచి వలసవచ్చిన వ్యక్తులకు గరిష్ఠ వయోపరిమితిలో సడలింపుగలదు. అన్ని అర్హతలు సమానమైనా పుండి, షెడ్యూలులు,కులములు షెడ్యూలు తెగల అభ్యర్థులకు ప్రాధాన్యత చూపబడును. ప్రయాణ భత్యములు చెల్లించబడవు.

దరఖాస్తు చేయువిధానం .... భారత హెవీఎలక్ట్రికల్స్ లిమిటెడ్, యూనిట్: స్విచ్‌గేర్, రామచంద్రపురం హైదరాబాద్—32" పేరున రూ: 2/— విలువగల ప్రత్యేకపు డిమాండ్ డ్రాఫ్టును (షెడ్యూల్ / తెగ అభ్యర్థులకు రూ: 50 పైసలు) పంపతగినదానా కలిగి, 20 పైసల స్టాంపులు అంటించి 23 × 10 సెం.మీ పొడవుగల జతపరిచి, ది ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, భారత్ హెవీఎలెక్ట్రికల్స్ లిమిటెడ్, యూనిట్: స్విచ్‌గేర్, రామచంద్రపురం, హైదరాబాద్—32 (ఎ.పి.) వారికి సంబంధించిన నిర్ణీత దరఖాస్తు ఫారములు పంపి, వాటిని జాగ్రత్తగా పూర్తిచేసి పంపవలెను. ప్రభుత్వ శాఖలలో / సంస్థలలో పని చేస్తున్నవారు, తమ దరఖాస్తులు తమపై అధికారుల ద్వారా పంపవలెను. వేరు భాషలలో వ్రాసిన దరఖాస్తులు తమపై అధికారులు "సర్టిఫికేట్ పత్రము" దాఖలు చేయవలెను.

పూర్తిచేసిన దరఖాస్తు ఫారములు నీ కిచ్చుటకు ఆఖరు తేదీ: 30-11-1968

హిందీ విశారద పరీక్షా ఫలితాలు

దక్షిణ భారత హిందీ ప్రచార సభ

మద్రాసు, నవంబర్ 3: దక్షిణ భారతహిందీ ప్రచారసభవారు 1968 ఆగస్టులో నిర్వహించిన విశారద ఉత్తరార్ధ, విశారద పూర్వార్ధలలో కృతార్థులయిన అభ్యర్థుల వివరములు యా దిగువ ప్రచురిస్తున్నాము.

విశారద - ఉత్తరార్ధ

ఆంధ్ర

3349 50 55 57 62 63 66 67 69 76 77 79 81 82 86 88 89 99

3400 02 04 నుంచి 10 12 నుంచి 16 22 నుంచి 24 31 34 36 37 39 40 51 53 55 57 నుంచి 60 64 68 నుంచి 70 72 నుంచి 78 80 నుంచి 82 84 85 87 నుంచి 89 92 94 నుంచి 96 99

3502 04 నుంచి 09 14 15 17 నుంచి 20 22 24 30 31 42 43 48 నుంచి 54 58 69 నుంచి 71 77 81 83 84 86 నుంచి 89 91 94 97 99

3604 07 12 13 15 నుంచి 20 27 నుంచి 36 39 41 నుంచి 44 49 50 57 59 61 63 నుంచి 73 75 నుంచి 78 80 నుంచి 83 85 87 నుంచి 92 96 నుంచి 99

3700 06 నుంచి 08 10 నుంచి 13 16 18 19 21 నుంచి 28 31 32 35 36 38 నుంచి 50 52 53 55 నుంచి 57 60 62 నుంచి 71 74 నుంచి 76 78 నుంచి 81 83 85 87 89 91 92 94 96

3802 04 నుంచి 06 08 నుంచి 11 14 నుంచి 22 25 నుంచి 27 29 32 36 38 41 నుంచి 43 47 నుంచి 56 58 59 61 64 నుంచి 66 68 నుంచి 72 74 నుంచి 77 79 81 నుంచి 84 86 నుంచి 92 94 నుంచి 97 99

3900 నుంచి 03 05 నుంచి 07 10 11 13 21 24 26 నుంచి 28 30 31 33 నుంచి 41 43 నుంచి 48 50 52 నుంచి 57 59 నుంచి 66 74 నుంచి 77 79 80 82 84 నుంచి 86 88 నుంచి 90 95 96 98

4002 నుంచి 06 10 11 13 నుంచి 16 20 25 నుంచి 27 29 30 34 39 40 42 43 49 51 58 నుంచి 61 65 67 68 70 నుంచి 77 79 81 83 85 88 90 96

4100 01 07 08 10 నుంచి 14 17 18 20 21 23 నుంచి 27 31 34 నుంచి 37 6579 80 81

వ్రాత పరీక్షలో మాత్రమే ఉత్తీర్ణులు: 3545 3720 3733 4046 4062 4063 4066

మౌఖికలో ఉత్తీర్ణులయి కృతార్థులైనవారు: 3965 3370 3600 3714 88 93 4064

విశారద - పూర్వార్ధ

ఆంధ్ర

3485 87 89 నుంచి 91 93 94 97 98

3503 04 07 నుంచి 11 13 నుంచి 18 24 నుంచి 26 28 నుంచి 32 34 నుంచి 40 42 43 45 నుంచి 48 50 51 54 55 57 58 61 నుంచి 65 67 68 73 నుంచి 76 80 82 85 నుంచి 89 91 95 నుంచి 97 99

3602 నుంచి 05 07 09 నుంచి 13 15 17 నుంచి 20 25 26 28 నుంచి 30 35 నుంచి 38 41 నుంచి 43 45 నుంచి 47 49 నుంచి 61 63 65 69 నుంచి 71 74 నుంచి 80 82 84 నుంచి 89 91 92 99

3700 01 03 నుంచి 09 11 17 నుంచి 19 23 27 30 నుంచి 36 38 నుంచి 40 42 45 నుంచి 48 50 నుంచి 54 56 66 నుంచి 68 70 నుంచి 74 76 78 నుంచి 81 84 నుంచి 86 92 93 97 98

3800 01 05 నుంచి 16 18 20 నుంచి 22 24 నుంచి 30 32 నుంచి 38 40 నుంచి 48 51 54 నుంచి 56 60 61 64 65 67 68 70 75 77 నుంచి 79 82 నుంచి 86 88 నుంచి 92 95 నుంచి 99

3901 03 04 06 08 నుంచి 12 14 నుంచి 23 25 నుంచి 27 30 నుంచి 35 37 నుంచి 39 45 47 55 58 నుంచి 60 64 68 69 71 75 నుంచి 77 82 నుంచి 85 90

4002 03 07 10 17 నుంచి 19 21 నుంచి 23 27 30 32 34 35 43 48 51 56 58 59 68 70 75 77 నుంచి 85 87 88 90 నుంచి 92 94 నుంచి 96 99

4101 నుంచి 03 05 08 14 15 17 18 21 22 25 నుంచి 28 32 నుంచి 34 37 నుంచి 44 46 నుంచి 50 52 నుంచి 55 57 58 60 62 76 78 80 నుంచి 82 84 85 87 89 95 నుంచి 99

4200 01 06 07 09 11 నుంచి 14 16 18 నుంచి 23 25 27 30 31 33 37 నుంచి 40 42 44 45 49 నుంచి 51 54 55 57 నుంచి 61 63 64 66 నుంచి 72 80 81 88 90 92 96 97

4300 01 14 16 17 19 21 23 నుంచి 25 27 29 నుంచి 33 36 37 42 45 46 49 55 56 60 69 72 73 75 76 79 80 81 84 85 7208.

3859 87 4052 4053 నెంబర్ల అభ్యర్థుల ఫలితాలు నిలుపుదల చేశారు.

బి. టెక్ కెమికల్ ఇంజనీరింగ్ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, నవంబర్ 3: 1968 సెప్టెంబరులో ఆంధ్ర విశ్వ విద్యాలయంవారి నిర్వహించిన బి. టెక్ కెమికల్ ఇంజనీరింగ్ పరీక్షలో ఉత్తీర్ణులయిన అభ్యర్థులెవరెవరు యా దిగువ ప్రచురిస్తున్నాము.

బి. టెక్(I) (ఆంధ్ర) (కెమికల్ ఇంజనీరింగ్)

మొత్తం పాస్: లేదు.

డిస్టింక్షన్:— 3

ఫిబిష్:—లేదు.

సెకండ్:—2,3.

థర్డ్:—5 6 7 . 12 13.

ఇంజనీరింగ్ మెటీరియల్స్:—లేదు.

(స్టాటిస్టిక్స్)

సెకండ్:— 1 [illegible]

3, 11 [illegible] ఫలితాలు [illegible] ప్రచురించబడ్డాయి.

ప్రభుత్వ ఆస్పత్రులలో పెట్టిన పేక్లినిక్స్ పనిచేసే పద్ధతి

దేశంలో వైద్యసదుపాయాలను తగు స్థాయిలో అభివృద్ధిపరచాలంటే, ప్రభుత్వ ఆస్పత్రులు, నిజంగా పేదవారి విషయంలో మినహా ఇతరులపక్షమునుంచి ఫీస్ వేషంట్, అవుట్ పేషంట్ సర్వీసులకు ఫీజు వసూలు చేసే పద్ధతిని ప్రవేశపెట్టడం అవసరం. వైద్య సేవలకు డబ్బు చెల్లించగల స్థోమతు ఉన్నవారు చెల్లించేటట్లు చేస్తే తప్ప, ఆస్పత్రి సదుపాయాలను గతంలోకంటే క్రమంగా విస్తరింప జేయడానికిగాని, డబ్బు చెల్లించగల స్థోమతు లేని ఎవానికి వైద్య సదుపాయాలు సమకూర్చడానికిగాని ప్రభుత్వానికి వీలు కలగదు. అందు "పేక్లినిక్స్" ఏర్పాటుచేసే ఆలోచన కొత్తదేమీ కాదు అని సీనియర్ వైద్యుల సంఘం తన నివేదికలో తెలియజేసింది.

ప్రభుత్వ ఆస్పత్రుల వైద్యులందరికీ ప్రైవేట్ ప్రాక్టీస్ నిషేధించిన దరిమిలా, రాష్ట్రములో వైద్య సదుపాయాలను 1968 నవంబరు 1వ తేదీనుంచి అభివృద్ధిపరచేందుకు సెక్కు వర్గులు గైకొన్నారు. ప్రజలకు ఇతోధికంగా సౌకర్యం కలిగించే నిమిత్తం రాష్ట్రంలో బోధనా సదుపాయాలు గల ఆస్పత్రులలోనూ ఉదయంపూట మామూలుగా నిర్వహించే అవుట్ పేషంట్ సర్వీసులకు తోడు, నవంబరు 1వ తేదీనుంచి నిత్యం సాయంత్రం 4 గంటలనుంచి 6 గంటల వరకు అదనపు అవుట్ పేషంట్ (ఉచిత) సర్వీసులు నిర్వహిస్తారు. జన సామాన్యానికి నిపుణులను కలుసుకుని వారి సలహాలు పొందే అవకాశాలు ఇకమీదట ఇతోధికంగా లభిస్తాయి. ఇందుకు గాను బోధనా సదుపాయాలుగల ఆస్పత్రులన్నింటిలోనూ, జిల్లా, తాలూకా ఆస్పత్రులలోనూ "పేక్లినిక్స్" ఏర్పాటు చేస్తున్నారు.

నిర్ణీతమైన ఫీజు చెల్లించి తమకు ఇష్టమైన నిపుణులను, ఇతర ప్రభుత్వ వైద్యులను సంప్రదించే అవకాశం ప్రజలకు కల్పించడమే పేక్లినిక్స్ ప్రధాన లక్ష్యం. ఈ క్లినిక్స్ ముఖ్యంగా అవుట్ పేషంట్ క్లినిక్స్. అవుట్ పేషంట్ క్లినిక్స్‌లో మామూలుగా లభ్యమయ్యే సదుపాయాలన్నీ లభిస్తాయి. వీటిలో ఏ విధమైన విశిష్ట చేయరు. ఏవరైనా నిర్ణీత సమయం నిర్ణయించుకుని, నిర్ణీత ఫీజు చెల్లించి, వీటిల్లో ప్రయోజనం పొందవచ్చు.

పేక్లినిక్స్ నిపుణులను సంప్రదించే నిమిత్తం సమయం నిర్ణయించుకోడానికి కొన్ని పద్ధతులను అనుసరించవలసి ఉంటుంది. సంప్రదించదలచుకున్న రోగి, ఆస్పత్రి లేక ఎం.ఇ.ఇ. నిధిగాని, ఇంటి సమీపంలో నియుక్తులైన మరొక అధికారినిగాని, ఆస్పత్రి పనిచేసే ప్రతిరోజైనా సరే ఉదయం 11 గంటలనుంచి సాయంత్రం 4 గంటల వరకు చెరిపేస్‌ద్వారాగాని, లేఖ ద్వారాగాని, స్వయంగాగాని సంప్రదించవచ్చు. అలాగే సమీపాందదలచిన వైద్యుని పేరు సూచించాలి. ఫలాన వైద్యుణ్ణే కలుసుకోవాలనుకున్నప్పుడు ఆలాగే చేయాలనిపిలే, ఏప్పుడు పని చేసే పేక్లినిక్‌లో అతనికి అవకాశం ఇవ్వబడుతుంది.

ఆర్.ఎం.ఓ. గాని, ఇంచుమించు నియుక్తులైన మరొక అధికారిగాని, రోగి తాను కోరిన వైద్యుణ్ణి ఎప్పుడు కలుసుకోవచ్చునో నిర్ణయిస్తారు. నిర్ణీత ఫీజు సమేతంగా వారు చెబుతారు. ఆ మొత్తాన్ని ఆస్పత్రి ప్రత్యేక కవుంటులో ఉదయం 11 గంటలనుంచి సాయంత్రం 4.30 గంటలవరకు కట్టవచ్చు. రోగి తనకు ఇవ్వబడిన రసీదు, అవుట్ పేషంట్ టిక్కెట్టు పేక్లినిక్‌లోని వైద్యునకు ఇవ్వాలి. బోధనా సదుపాయాలుకల ఆస్పత్రులలోనూ, నగరంలోని ఆస్పత్రులలోను, జిల్లా ఆస్పత్రులలోనూ పేక్లినిక్స్ సాయంత్రం 4 గంటలనుంచి 7 గంటల వరకు పనిచేస్తాయి. తాలూకా ఆస్పత్రులలో మామూలుగా పని వేళల అనంతరం ఫీజైన సమయములో ఈ క్లినిక్స్ పనిచేస్తాయి.

బోధనా సదుపాయాలుగల ఆస్పత్రులలో ప్రతి నిపుణుడు వారానికి ఇక్లినిక్, మూడు క్లినిక్స్, జిల్లా, తాలూకా ఆస్పత్రులలో వారానికి కనీసం నాలుగు క్లినిక్స్ నిర్వహించవలసి ఉంటుంది. బోధనా సదుపాయాలు కల ఆస్పత్రులలో నిపుణులు సహా అన్ని తరగతుల వైద్యులు, నర్సులు క్లినిక్స్ నిర్వహిస్తారు. జిల్లా ఆస్పత్రులలో పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీలు, లేక డిప్లొమాలుకల వైద్యులు, నర్సులు, లేక నిపుణులు, తాలూకా ఆస్పత్రులలో వైద్యులు అందరూ వీటిని నిర్వహిస్తారు.

పేక్లినిక్ ఎక్కడ ఉండెది రోగికి ఇచ్చే అప్పాయింట్‌మెంట్ కార్డులో స్పష్టంగా వివరించబడుతుంది. ఏ పేక్లినిక్‌లోనైనా ఒక సెషన్‌లో పదినుంచి కొత్త రోగులకు, 15 నుంచి పాత రోగులకు మించి సలహా సదుపాయాలు లభించవు. మామూలుగా జరిగే పేక్లినిక్, ఆదివారం వైద్య సర్వీసులు ఉదయం పూటలనే జరుగుతాయి. ఆస్పత్రులలో దంత వ్యాధులకు సంబంధించిన పేక్లినిక్స్‌కూడా శని వారాలలోనే పనిచేస్తాయి. కృత్రిమ దంతాల సరుకుల ఖరీదు రు. 100లోగా నిర్ణయించారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు ప్రత్యేక సదుపాయాలు లభిస్తాయి. బోధనా సదుపాయాలుగల ఆస్పత్రులలోనేకాక, జిల్లా, తాలూకా ఆస్పత్రులలోనూకూడా వారి సౌకర్యం కోసం, సెలవు రోజులలో మినహా ప్రతిరోజు సాయంత్రం 4 గంటలనుంచి 7 గంటల వరకు ప్రత్యేక క్లినిక్స్ నిర్వహిస్తారు. అంతే కాక హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో గోల్కొండ, నాంపల్లి, సుల్తాన్‌బజార్లలోని ప్రభుత్వ ఆస్పత్రులలోనూ, పబ్లిక్‌గార్డెన్ లోని ఆస్పత్రులలోనూ, ఇటు మసీదుబండలోని టి.బి. ఆస్పత్రులలోనూకూడా ఇలాంటి క్లినిక్స్ నిర్వహిస్తారు.

గ్రామీణ ప్రాంతాలలో నిలువేదలు చేసే ఖర్చులో స్థైర్యం, రెండుమూడుశాతం వైద్యానికి అవుతున్నట్లున్న, రెండవ సంవత్సర ప్రణాళిక కాలంలో సమాజాభివృద్ధి ప్రాంతాలలో నేషనల్ శాంపుల్ సర్వేవారు ఆరోగ్య సర్వేవారు సేకరించిన వివరాలన్నీ తెలుస్తున్నవి. గ్రామాలలో పనులు పొరుగు పని స్థాయిలో ఖర్చు చేస్తున్నప్పుడు, ఖర్చుకు బదులవలసినదల్లా స్వల్ప వసూళ్లో వైద్య సదుపాయాలను సమర్థిత పద్ధతిలో ప్రవేశపెట్టి అభివృద్ధి సలచే నిమిత్తం ఆ ఖర్చు క్రమబద్ధంగా జరిగేటట్లు చూడటమే. పేక్లినిక్స్ ఇందుకు మొదటిది రాగలదని చెప్పవలసిన పనిలేదు.

—:o:—

గుంటూరుజిల్లా ఉత్పత్తి, కార్మికుల సంఘం

ఒంగోలు, నవంబర్ 3 : శ్రీయుతులు పద్దల కోటిరెడ్డి (అధ్యక్షులు), రావి మల్లికార్జునరావు(ఉపాధ్యక్షులు), చుండు వెంకట్రాయుడు (కార్యదర్శి), విడిపోతు కోటయ్య (కోశాధికారి), పాదిరి వెంకటేశ్వర్లు, కోయ వెంకటేశ్వర్లు (సహాయకార్యదర్శులు), ఎర్రం రామకోటిరెడ్డి, తాటిపర్తి చక్రపాణిరెడ్డి, పోతుల వెంకటనరసయ్య, కంతేటి చిరపానయ్య, గోపగుంట అయ్యన్నశెట్టి, పెద్దిరెడ్డి సింగారెడ్డి, బాకుమాను వెంకటసుబ్బారెడ్డి, ఆనగ భగవంతరెడ్డి, కొర్రపాటి భావనారాయణ కొల్లా వెంకయ్య, కొరిటాల రామయ్య (డైరెక్టర్లు) నూతన సంవత్సర నిరాహార కమిటీగా గుంటూరుజిల్లా పౌరుల ఉత్పత్తి, కార్మికుల కోఆర్డినేటింగ్ కమిటీ ఏర్పాటైనదని తెలిపారు.

పశ్చిమగోదావరికో గట్టం బావులు

— కొత్త పథకం అమలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

ఏలూరు, నవంబర్ 3: పశ్చిమగోదావరిజిల్లా గట్టు బావుల సహకార సంఘ, నిధిన గోదావరిజిల్లా సహకార సంచదార మిల్లు ఫీడరులు రైతాంగం నూటాంగు నిన్న సభ్యత్వం మార్కెటింగ్ సొసైటీలలో శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ (ఎం. పి. అధ్యక్షతన సమావేశమై 4½ కోట్ల ఖర్చు 4½ కోట్ల అధికారంపరిధిలో 3000గొట్టపు బావులు ప్రత్యేక పథకాన్ని ఆమోదించారు. సంవత్ (చేయ్) ఎండల అమలకన్నా మరుగులు, సరికరాలు ఉచితాలు చేయడానికి సిద్ధపడినవి, కౌలుకు తీసుకోవడానికి, రిసేలు చేసుకోవడానికి వీలుగా ఈ పథకాన్ని రూపొందించడానికి మాత్ర నిర్ణయించారు.

అందుకు 2 లక్షల రూపాయలు ఆదా అవుతుందని ప్రభుత్వం 50 వేల రూపాయలు గ్రాంటు గాను, మిగతా 1½ లక్షలు అప్పుగా యివ్వడం గురించి యా సంస్థతో సమావేశం చేయబడింది.

జిల్లా కలెక్టరు శ్రీ వి. సుబ్రహ్మణ్యం కూడా పాల్గొని యా సమావేశంలో శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ, ప్రభుత్వం వారు ప్రభుత్వంవారు పశ్చిమ గోదావరి జిల్లాలో మన్న తాలూకాలయిన కిలూరు, చింతలపూడి, తాడేపల్లిగూడెం, పోలవరం, పోలవరం తాలూకాలలో సర్వేచేసి వ్యవసాయాధివృద్ధికి మంచివిగా కోరత పడ్డాయని 3000 గొట్టపు బావులు ప్రత్యేక పథకాలు పుటుంబాలు తెలియజేశారన్నారు.

10 లక్షల రూపాయల ఖరీదైన ఈ పథకంలో యీ సంఘం రుణపడ్డ చేయబడిందని ప్రస్తుతం డైరెక్టర్లు గావున్న 13 మంది 6 నెలలపాటు పుంటారని తరువాత ఎన్నిక జరుగుతుందన్నారు. షేరు వాటా 100 రూపాయలని అందువల్ల గొట్టపుబావు అప్పులచుకొన్న కిలు 100 రూపాయల చొరుపుకింద కట్టాలని అలా ప్రస్తుతం 2 లక్షల రూపాయలు వసూలు చేయగలరని నిర్ణయించబడిందని ఒక్కొక్కగొట్టపు భారా పడుతున 15 వేల రూపాయలు అవుతుందని యీ కార్యక్రమం అంతా 5 సంవత్సరాలలో పూర్తి చేయగలమన్నారు. 2 లక్షల రూపాయలు రైతు తాలూకు సమీకరణ చేస్తే అందుకు 6 శాతం వడ్డీ అదనంగా వేస్తారు.

ఎక్కడ స్థిరపరి నియమం ప్రస్తావించి శ్రీ కొమ్మారెడ్డి, ఏలూరు [illegible], తాడేపల్లిగూడెం తాలూకాలకు గూడలిగా ప్రస్తుతం ఫీడరులు నిర్మాణం చేయబడుతున్నవి. ఫీడరులకు 20 మైళ్ళు పరిధిలలో పుండేవారికి సుమారు ప్రాధాన్యత యివ్వబడు తుందని ఎకరానికి 100 రూపాయలు చెల్లించవలసి తెలియజేశారు. ఈ సమావేశ సంచదార ఫ్యాక్టరీ నిర్మాణంవల్ల ఆ ప్రాంతంలోని ఆర్థిక పరిస్థితులు మెరుగుపడి గ్రామాణ పరిశ్రమకు నేత్రలుగా ఒక సూతన వర్గం వారు పుట్టుకొస్తారని ఆశించారు.

ఏలూరు లాగలదని ఆశించాలి

దేశంలోని సహకార సంచదార పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ఆర్థిక సహాయం అందించడానికి ప్రభుత్వం సిద్ధమైనదని ఆశించవలసి వస్తుంది. ఈ సమస్యలు పరిష్కారమయితే ఆంధ్రప్రదేశ్ సహకార సంచదార పరిశ్రమ ఏలూరు లాగలదని ఆశించాలి.

దినఫలం

సూర్యోదయాస్తమయాలు: నవంబరు 4 సోమవారం—తిథి పంచదశి. నక్షత్రం మంచిది. 5 మంగళవారం—ఉదయం గం 9—55 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిదికాదు.

ప్రయాణాలకు: నవంబరు 4 సోమవారం తిథి మంచిదికాదు. నక్షత్రం మంచిది. (రాక్షస యోగం మంచిదికాదు.) 5 మంగళవారం ఉదయం గం 9.35 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిదికాదు. (మరణయోగం మంచిదికాదు.)

(వర్జ్యము, దుర్ముహూర్తము గమనించవలెను.)

జన్మదినఫలం: నవంబరు 4—ఈ నెలపుట్టిన వారు వృత్తి వ్యాపారాల్లో అదాయంకంటే బాదాపడే అవకాశం ఉంటుంది. అది వరకు మీ యెదల ముఖభావంగా ఉన్నవారు కూడా అప్పుడు మీ అభిప్రాయాలకు గౌరవిస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో ప్రయోగ అనుకూలమైన మార్పులు వస్తాయి. ఉద్యోగంలో మీ పరిస్థితి యిది వరకటికంటే బాగా ఉంటుంది. అప్పుడప్పుడు స్వల్ప అనారోగ్యం చేస్తుంది. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. సాహిత్య కళారంగాల్లో నూతన గౌరవాన్ని పొందగలరు. విద్యార్థులు సామాన్యంగా కృతార్థులు కాగలరు.

4-11-1968 సోమవారం

శ. సం. 1890 కార్తిక మాసం 13

మేషం

ఇది వరకు మీ కార్యక్రమాల్లో యేర్పడిన అవరోధాలు తొలగి పోతాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. వృత్తిలో నూతనపనులు లభించగలవు. అశ్విని నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృషభం

అన్ని వ్యవహారాల్లోను అప్రమత్తంగా మీ కుటుంబ యేర్పరుదతాయి. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. మీ తాలూకు మిత్రులు పోయే ప్రమాదం వుంది. రోహిణి నక్షత్ర జాతకులు మిగిలిన వారి కంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం

వ్యాపారంలో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. విద్యా సైన్సుశాస్త్రంలోల్లో మీ కృషి రాణించగలదు. సామాజికంలో కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ఆర్ద్రానక్షత్ర జాతకులుమాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కర్కాటకం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. స్థిరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి. ఆశ్లేషానక్షత్ర జాతకులకు మిగిలిన వారి కంటే బాగుంటుంది.

సింహం

ఫలితంమాత్ర యోగాలున్నా, ప్రయత్నం చేస్తే ప్రతిపనీ సులభంగా నెరవేరుతుంది. ఇబ్బందులకు సమయానికి సరిగా డబ్బు చేతికి వస్తుంది. బంధువులతో తగాదాలు కొన్ని వస్తాయి. మఘానక్షత్ర జాతకులు మాత్రం బాగా వుండదు.

కన్య

ఇతరుల మీద ఆధారపడి యే వ్యవహారమూ ప్రారంభించడం తగదు. సామాజికంతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. హస్త నక్షత్ర జాతకులు మిగిలిన వారి కంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

తుల

భాగస్వాములతో చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ సంతోషం అధికమవుతుంది. విశాఖానక్షత్ర జాతకులకు మిగిలిన వారి కంటే బాగుంటుంది.

వృశ్చికం

వృత్తిలో సాటివారితో పోటీపెరుగుతుంది. ఆర్థిక వ్యవహారాల్లో మెరుగుదలలు తగవు. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం పెరుగుతుంది. అనూరాధ నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

ధనుస్సు

వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బ

ఉత్తమవిద్యద్వారా అవసరాల సాధన

ప్రజల్నుద్దేశించి రాష్ట్రపతి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబర్ 3 : తమ అవసరాలను, అత్యవసర సమస్యలను ప్రజలు స్వయముగా పరిష్కరించుకొనేందుకు వారికి మంచి విద్య అవ్వాలని రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ నిన్న సూచించారు.

ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్ జిల్లాలోని కాకౌరి గ్రామంలో జరిగిన ఒక సభలో రాష్ట్రపతి మాట్లాడుతూ, స్వయంకృషి అవసరాన్ని వాక్కిన వక్కాణించారు. ప్రజల ఇతర అవసరాలను క్రమంగా తీర్చవచ్చునని, అయితే ఇందుకు కొంత వ్యవధి పడుతుందనీ, దేశం విశాలమైనది కావడంవల్లను, వివిధ ప్రాంతాలవల్ల సమతా భావంతో వ్యవహరించవలసి ఉన్నందునను ఈ వ్యవధి అవసరం అవుతున్నదనీ రాష్ట్రపతి అన్నారు.

ఈ గ్రామం ఢిల్లీకి 70 మైళ్ల దూరములో ఉంది. ఈ సభకు సుమారు 25 వేల మంది హాజరయినారు. పల్లెలలో గల విద్యావంతులలో నాలుగుంది పట్టణాలకు వలస వెళ్లిపోతున్నారనీ, ఇందువల్ల ఎంతో దుర్భర పరిస్థితి నిర్మదుతున్నదనీ డాక్టర్ హుస్సేన్ చెప్పారు. ఈ పోరటిని అదుపులో పెట్టకపోతే, దేశం శాశ్వతంగా నెరుకబడి ఉంటుందనీ, ఎవ్వరూ సాధించే అభివృద్ధి ప్రయోజనాలు గ్రామీణ ప్రజలకు పూర్తిగా అందకుండా పోవడమే ఇందుకు కారణమనీ రాష్ట్రపతి చెప్పారు.

ఈ గ్రామంలో ఒక పాఠశాల కొత్త భవనాన్ని రాష్ట్రపతి ప్రారంభించారు. గ్రామస్తుల విరాళాలతో ఈ భవనాన్ని నిర్మించారు.

పార్లమెంటు సభ్యుడు ఆలీఘం విశ్వవిద్యాలయ మాజీ వైస్ ఛాన్సలర్ కర్నల్ బి.హెచ్. జైదీ, రాష్ట్రపతికి స్వాగతం చెబుతూ, ఈ విద్యాసంస్థను ఆదర్శ పాఠశాలగా అభివృద్ధి చేయాలని గ్రామస్తులు భావిస్తున్నారనీ, ప్రజలు ఈ సంస్థకు రు. 1 లక్ష విరాళం ఇవ్వారనీ తెలిపారు.

—:o:—

పశ్చిమ గోదావరి జిల్లా పి. ఎస్. పి. పాలకొల్లులో పార్టీ కార్యకర్తల సమావేశం

పాలకొల్లు, నవంబర్ 3: పశ్చిమ గోదావరి జిల్లా ప్రజాసోషలిస్టు పార్టీ కార్యకర్తల సమావేశం శుక్రవారం చక్కావారి సత్రములో ఇటీవల శ్రీ మెండం నరసింహారావు అధ్యక్షతను జరిగింది. సమావేశానికి జిల్లా వివిధ ప్రాంతాలనుండి 50 మంది కార్యకర్తలు వచ్చారు.

సమావేశములో రాష్ట్ర పి. ఎస్. పి. అధ్యక్షులు శ్రీ యస్. బి. గిరి రాష్ట్ర కార్యదర్శి శ్రీ యం. రామచంద్రరావు తదితర రాష్ట్ర నాయకులు శ్రీ ఈరంకి నారాయణమూర్తి శ్రీ యం. వెంకట్రాయుడు తదితర జిల్లానాయకులు పునర్నిర్మాణనిషయంగూర్చి, తదితర రాష్ట్ర రాజకీయాలు నిషయంగా వివరించారు. జిల్లా పార్టీ సభ్యులను 1000మందిని చేర్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. జిల్లాలో ప్రజా సమస్యలకై తదితర నాయకులతోకలసి, ప్రజా ఉద్యమాలను నడుపుటకు కార్యక్రమం తీసుకుని పని చేయుటకు నిర్ణయం చేశారు.

పాతబస్సుస్టాండువద్ద శ్రీ పి.కె. శర్మ అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. సభలో యస్. బి. గిరి,, శ్రీ యం. రామచంద్రరావు, శ్రీ ఈరంకి నారాయణమూర్తి, శ్రీ కొలుకులూరి వెంకటేశ్వర్లు, సమకాలీన, దేశ అంతర్జాతీయ, రాజకీయ, ఆర్థిక పరిస్థితులను వివరించారు.



ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి హైదరాబాద్‌లో కొత్త రసాయనిక [illegible] ప్రారంభోత్సవం చేశారు. పరిశ్రమలమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి అధ్యక్షత వహించారు.

విశాఖలో పోలీసు బిల్డింగ్ సొసైటీ

కలెక్టర్ శివరాంచే ప్రారంభోత్సవం

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, నవంబరు 3 : ఆంధ్రప్రదేశ్‌లో ప్రప్రథమంగా విశాఖపట్నంలో పోలీసు బిల్డింగు సొసైటీ ఏర్పడింది. ఈ బిల్డింగుసొసైటీని)బల్దా కలెక్టరు శ్రీ పి.యల్. శివరాం లాంఛనపూర్వకంగా ప్రారంభించారు.

ఇలువంటి సొసైటీని స్థాపించి రిజర్వు కాన్‌స్టేబుల్సుకు, గెజిటెడ్ ఆఫీసర్లు మినహా అందరికీ గృహవసతులు ఏర్పాటు చేయుటకోవాలనే ఉద్దేశ్యంతో రిజర్వు కాన్‌స్టేబులు అప్పల స్వామి ఎలప్ గాంధి రిజర్వు కాన్‌స్టేబుల సొసైటీ స్థాపనకు కృషిచేసి కృతార్థులైనారు.

పోలీసు సూపరింటెండెంటు కే. శరణ్యం శివరాము, వారి సతీమణిని ఆహ్వానించారు. ఈ సొసైటీ ప్రారంభించే రోజునే తాము సర్వీసులో చేరి పది సంవత్సరములైయిందనీ, ఆరోజునే ఈ సొసైటీ స్థాపించటం తనకు సంతోషము కలిగించిందనీ అన్నారు.

శ్రీ నిష్ణుమూర్తి, అడిషనల్ సూపరింటెండెంటు పోలీసు సర్వీసులు—మిలటరీ సర్వీసులలో సమానమైనవనీ, మిలటరీ వారికి రిటైరైన తదుపరి అనేక సౌకర్యములు ప్రభుత్వం కలిగిస్తున్నదనీ, అటువంటి సదుపాయములు రిటైరైన పోలీసు సిబ్బందికి లేదనీ, పోలీసువారికి సదుపాయములు ఏర్పాటు చేసేందుకు అనేక పథకములున్నాయి. అయితే ఆ పథకములు అమలుజరగటంలో జాప్యము ఏదో కొంత కార్యక్రమమేతప్ప — అట్టి జరగటం లేదన్నారు. ఇప్పటిలో 181 మంది సభ్యులు సొసైటీలో చేరారు.

జిల్లాకలెక్టరు శివరాం ఏదో భూమినిగృహ నిర్మాణ కార్యక్రమము ప్రారంభించటమునకు ఏర్పాటు చేస్తారనీ వారి సహాయసంపత్తి వుంటుందనీ ఆశిస్తున్నామన్నారు.

శ్రీయుత పి. యల్. శివరాం, పెన్షనులు పుచ్చుకున్న తదుపరి ఎటువంటి కష్ట నిష్ఠురములకు పోలీసుకాన్‌స్టేబుల్సు నిలవటమునకు నీడలేక బాధపడటంలో తమకు తెలుసునని ప్రభుత్వములో ఆర్థిక లోపము వల్లను, అట్టి సదుపాయము ప్రభుత్వము దగ్గరనుంచి వచ్చే అవకాశం లేదన్నారు.

ఈ సొసైటీవారు స్థలమును చూసుకొని తమకి చెపితే, ఆ స్థలము ఈ గృహనిర్మాణపు సొసైటీకి ఏర్పాటు చేస్తామన్నారు.

శ్రీయుతులు శివరాం శ్రీమతి శివరాం పూజ చేశాక, సొసైటీ స్థాపించబడింది.

భారత్, పోలండ్ వాణిజ్య ఒప్పందం

భారత్‌కు పోలండ్ నుంచి హెచ్చుగా గంధకం, యూరియా సప్లయికి అవకాశం

న్యూఢిల్లీ, నవంబరు 3 :

మొన్న వార్సాలో భారత్, పోలండ్ దేశాలమధ్య ద్వితీయ వాణిజ్య ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందాన్ని అనుసరించి పోలండ్, భారత్‌కు హెచ్చు పరిమాణంలో గంధకం, యూరియా సప్లయి చేస్తుంది.

1969 సంవత్సరానికి గాను భారత్—పోలండ్ వాణిజ్య పథకం పై సంప్రతింపులు జరుగుతున్నవి. ఈ 1969 వాణిజ్య పథకం వచ్చేనెలారంభంలో ఖరారు కాగలదు. వచ్చే ఏడాదినుంచీ అంతర్జాతీయ ధరలకు పోలండ్ నుంచి భారత్‌కు చాల కష్టసాధ్యంలయిన గంధకం లభిస్తుంది.

5 సంవత్సరాల ఒప్పందం క్రింద(1969—74) భారత్ ఇతోధికంగా ఇంజనీరింగ్ వస్తువులను ఎగుమతి చేయగలదు.

భారత్ వాణిజ్య ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించిన వాణిజ్య ఉపమంత్రి శ్రీ మహమ్మద్ ఎఫ్ కురేషి భారత్‌తరపున, పోలండ్ విదేశ వాణిజ్యశాఖ ఉపమంత్రి శ్రీ టి. ఒలెచేస్కీ పోలండ్ తరపున ఒప్పందం పై సంతకాలు చేశారు. బల్గేరియా, పోలండ్‌లతో దీర్ఘకాలిక వాణిజ్య ఒప్పందాలను,రుమేనియా హంగరీలతో 1969 వార్షిక వాణిజ్య పథకాలను కుదుర్చుకొని కురేషి నవంబరు 2 వ తేదీన న్యూఢిల్లీ తిరిగి వస్తున్నారు.

రుమేనియా, హంగరీలతో భారత్‌కు ఇదివరకే దీర్ఘకాలిక వాణిజ్య ఒప్పందాలు జరిగివున్నవి. వాటి ప్రకారం గానే వార్షిక వాణిజ్యపథకాలు రూపొందించుకోబడినవి. బల్గేరియాతో దీర్ఘకాలిక ఒప్పందం కుదుర్చుకొనటమే కాకుండా 1969 వార్షిక వాణిజ్య పథకం కూడా ఖరారు అయినది.

ఈ నాల్గు తూర్పుయూరప్ దేశాలతో కుదిరిన వాణిజ్య పథకాలలో, వాణిజ్యం ఉభయత్రా బాగా పెరగడం స్పష్టత మవుతుంది.

1969 లో భారత్— బల్గేరియా, భారత్— రుమేనియా, భారత్— హంగరీల మధ్య ఉభయత్రా వాణిజ్యం రు. 380 మిలియన్‌లు, రు. 3500 మిలియన్‌లు, రు. 540మిలియన్ విలువమేరకు వాణిజ్యం జరుగుతుంది. ఈ దేశాలకు భారత్ ఇతోధికంగా ఇంజనీరింగ్ వస్తువులు, రైల్వే వ్యాగనులు రోల్డ్ స్టీలు ఉత్పత్తులు, నుడి ఖనిజాలు ఇతర ప్రాథమిక ఉత్పత్తులు ఎగుమతి చేస్తుంది.

ఈ దేశాలనుంచి గంధకం, యూరియా, ఎరువులు, సీసం మొదలైన వాటిని దిగుమతి చేసుకుంటుంది.

—:o:—

లోక్‌సభ స్థానానికి కామరాజ్ పోటీ?

నిర్ణయం జరుగలేదని సుబ్రహ్మణ్యం వివరణ

మద్రాసు, నవంబర్ 3 : నాగర్‌కోయిల్ నుంచి లోక్‌సభకు జరిగే ఉపఎన్నికలో పోటీ చేసే విషయంలో శ్రీ కామరాజు యింకా నిర్ణయానికి రాలేదని పి. సి. సి. అధ్యక్షులు శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

ఆయన పోటీ చేయడానికి అంగీకరిస్తే అంతకంటే మంచి అభ్యర్థి మరొకరు ఉండరన్నారు. యీ విషయంలో భిన్నాభిప్రాయాలు లేవని శ్రీ సుబ్రహ్మణ్యం పత్రికా విలేఖరులకు చెప్పారు.

నగరంలో పోటీ చేయడానికి కేంద్ర మంత్రి వర్గంలోని శ్రీ కామరాజును తీసుకోవలసిందిగా ప్రధానికి శ్రీ నిజలింగప్ప సూచించడాన కొన్ని పత్రికలలో వచ్చినవార్త అభూతకల్పన అని అన్నారు. దానికి ఆధారం లేదన్నారు.

మంత్రులకంటే దేశంలో శ్రీ కామరాజుకు ఎక్కువస్థాయిఉండనితాను అంటున్నామన్నారు.

ఢిల్లీలోని దవుత్యవర్గాలవారు కూడా కేంద్రమంత్రివర్గంలో చేరే విషయమై కామరాజుతో సంప్రదించారన్న వార్తకూడా నిరాధారమైనదన్నారు.

నాగర్‌కోయిల్ అభ్యర్థి నిర్ణయం కోసం నవంబర్ 4 న మధురైలో టి. ఎన్. సి. సి. కార్యవర్గం సమావేశం జరుగుతున్నది.

పెరుంబదూరై నియోజకవర్గంనుంచి శాసన సభకు జరిగే ఉపఎన్నికలో పోటీచేయాలని శ్రీ సుబ్రహ్మణ్యం యోచించడంలేదు. వచ్చే పురపాలక సంఘం ఎన్నికలలో కాంగ్రెసు ఎట్టి ఎన్నికల పొత్తు పెట్టుకో దన్నారు.

—:o:—

కరీంనగర్ జిల్లా పెద్దపల్లి కాంగ్రెసు సంఘం

పెద్దపల్లి, నవంబర్ 3 : కరీంనగర్ జిల్లా పెద్దపల్లిలో శ్రీ ఆర్. నారాయణస్వామి అధ్యక్షతలో కాంగ్రెసు కార్యకర్తలు సమావేశమై ఈ దిగువ సభ్యులతో తాత్కాలిక కమిటీ యేర్పాటు చేశారు.

అధ్యక్షులు : శ్రీ అమర్‌చంద్ వోస్వాల్ ఉపాధ్యక్షులు : శ్రీ పి. వి. రాజమోహన్‌రావు కార్యదర్శి : శ్రీ హరినారాయణసింగ్, సహాయ కార్యదర్శి : డాక్టర్ వి. రాజనర్సయ్య, కోశాధిపతి : శ్రీ కె. రాంరెడ్డి. సభ్యులు : శ్రీయుతులు పి. శంకరయ్య, ఆర్. నారాయణస్వామి, యం. వెంకటయ్య, సి. హెచ్. నర్సింగరావు రాంచంద్రారెడ్డి, తోట హరి, అంకం లక్ష్మీరాజంయ.

వేలం ప్రకటన

నెరుకూరి కుటుంబ రావుగారి రాజాబాబు, కీర్తిశేషులు దొగానందరావుగారి తాలూకువున్నూ, లూ వీరిని సమీపించిన స్థిరాస్తులు బహిరంగము గా. 16—11—68 తేది సాయంత్రం 3 గంటలకంటే ముందుగా నెరుకూరి కుటుంబరావు గారి యింటి వద్ద బహిరంగముగా వేలము వేయబడును. గమనిక వారసులు వారు వారి బంధువులందు

(1) పటమటలోని జి. రెం. 24633 సుమారు జి. గ. 1190 లు భూమిలోనున్న ఆందులోని ఆపెన్సుమెంటు నెం. 736 దాన్నీ వేలంలోనున్నూ.

(2) కొండపల్లి గ్రామములోని శ్రీ గోకరాజు శ్రీను ఆండ్ అదర్సు పేర్లు ఫ్యాక్టరీ బిల్డింగ్సులో ½ భాగంలోకి గల హక్కు.

(3) బక్కం పూడి గ్రామములోని జెట్టి నెం. 75—2 లు. 2.88 శేరిమెరకభూమి.

(4) ADB 603 Fiat కారున్నూ.

(5) కిలగల దొగానందరావు గారి పటమటలోని యం, 0—12¼ లు. బావి నివేశస్థలము.

వేలము షరతులు. KDPM బోర్డు ఆఫీసులో శ్రీ నూకల సుబ్బారావుగారి వద్దగాని, శ్రీ కాకరపర్తి వెంకటేశ్వర్లు B.A.B.L. Advocate గారివద్దగానితెలుసుకొనగలరు పై తెలిపిన 1 to 4 అంశములు అన్నులు నెరుకూరి కుటుంబరావుగారివి.

ట్రస్టీలు :— (1) నూకలసుబ్బారావు. (2) అబ్బూరి వెంకట్రామయ్య (3) తుమ్మల లక్ష్మణస్వామి (4) గొట్టిపాటి పద్మనాభయ్య (5) అమరవాది రామకృష్ణయ్య. (6) భాస్కరుని నరసింహారావు (7) దేసు కోదండరామయ్య (8) వెంగళపూడి కృష్ణమూర్తి

విజయవాడ,ది 16-10-68

తలనొప్పి ?

అవేదన్

తీసుకొని చిటికిలో పోగొట్టండి

ఆశ్చర్యకరమైన 'ఎవెన్' కం అవేదన్ తలనొప్పి, జలుబు, వ్యాయిలర శరీర నొప్పులను త్వరగా, సురక్షితముగా, నిశ్చయముగా నివారణచేస్తుంది.

SQUIBB SARABHAI CHEMICALS

Shilpi SC 3/68 Tel

లోతు నూతులకు టర్బయిన్ పంపు

చేబ్రోలులో ప్రదర్శన

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, నవంబరు 3 : మెస్సర్స్ లార్సన్ అండ్ టూబ్రో లిమిటెడ్, మద్రాసు, కంపెనీ వారు చేబ్రోలులో (కాకినాడకు 18 మైళ్లు) జాన్‌బ్లాన్ వర్టికల్ డీసెల్ టర్బయిన్ పంపు పనితనాన్ని ప్రదర్శించారు. మెస్సర్సు సోమిగో (ఇండియా) ఇండస్ట్రీస్, కాకినాడ వారి యాజమాన్యాన ఈ ప్రదర్శన వ్యవసాయ డిప్యూటీ డైరెక్టరు, ఇతర వ్యవసాయాధికారులు, బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్లు, పెద్ద రైతుల సమక్షమున జరుపబడింది.

భూమట్టమున మోటారు నిలిపి ఎంత లోతునుంచైనా నీరు లాగుటకు ఈ జాన్‌బ్లాన్ టర్బయిన్ పంపు ఉపకరిస్తుంది. దీనికిపైన నివేదల్పగా పెద్దసంఖ్యలవ్యవసాయదారులు కూడలేదు. దీనివల్ల సదుపాయములు రైతులకు వివరించి చెప్పారు. అనావృష్టి ప్రాంతాలలో, మెట్ట ప్రాంతాలలో ఇది చాల అవసరమయిన పనిముట్టు అని చెప్పారు. సాంకేతిక సలహాలు సమకూర్చుటకు సోమిగో ఇండస్ట్రీస్‌వారు రైతులకు హామీ నిచ్చారు.

ప్రదర్శనములో టర్బయిన్ పంపు 210 అడుగుల లోతుగల ఒక గొట్టపు బావినుంచి నీరులాగుట చూపించారు. శ్రీ ఏ. జి శేఖర్ వందన సమర్పణ చేశారు. (స్వ.వి.)

—:o:—

గుంటూరులో రెండు శవాలు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

గుంటూరు, నవంబర్ 3 : గత నెల 30 వ తేది ఇక్కడ బ్రాడిపేట 4వ లైను 14వ అడ్డ రోడ్డులో ఒక మధ్య వయస్కుని శవం కనుగొనబడింది. ఇతడు ఎవరైనదీ ఆచూకీ తెలియలేదు. లారీ డ్రైవర్ అని కొంతమంది చెబుతున్నారు. శవాన్ని పోలీసులు నిన్న అక్కడ నుండి తొలగించి దర్యాప్తు చేస్తున్నారు.

31 మధ్యాహ్నం ఇక్కడ రైల్వేస్టేషన్ సమీపంలో వైద్య కళాశాలకు వెళ్లే రోడ్డు వోవర్ బ్రిడ్జివద్ద ఒక స్త్రీ శవం కనిపించింది. ఎవరైనదీ తెలియలేదు. శవాన్ని ఆ ప్రదేశంనుంచి తొలగించలేదు. ఈ వోవర్ బ్రిడ్జి ప్రాంతం మృత్యుగహ్వరంగా పేరు కెక్కినది. గుర్తుతెలియని శవాలు ఇక్కడ కనిపించడం పరిపాటి అయిపోయింది.

—:o:—

భీమవరంలో తుమ్మలపల్లి మంగరాజు శ్రేష్ఠి షష్టిపూర్తి

భీమవరం, నవంబర్ 3: శ్రీ తుమ్మలపల్లి మంగరాజుశ్రేష్ఠికి భీమవరం ఆర్యవైశ్య సంఘ భవనములో సన్మానం జరిగింది. సన్మాన సభకు దేవాదాయశాఖామంత్రి శ్రీ రామలింగరాజు పద్మశ్రీ వి. నాగయ్య యింకా పట్టణ వణిక్ప్రముఖులు, పుర జనులు హాజరైనారు.

మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు వి. నాగయ్య మాట్లాడుతూ శ్రీ మంగరాజు దానశీలత మొదలయిన గుణగణాదులను పొగిడారు. తనకు చేసిన సన్మానమునకు శ్రీ మంగరాజు శ్రేష్ఠి ఉచితరీతిని సమాధానం చెప్పారు.

శ్రీమంగరాజు షష్టిపూర్తి సందర్భమున ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ నక్షత్రమున సన్మాన పత్రము [illegible]

ఆకివీడు సమితిలో అధిక రాలుబడి

ఎకరాకు 42 బస్తాలు

ఆకివీడు, నవంబరు 3 : స్థానిక పంచాయతీ సమితి ఏరియాలో జువ్వలపాలెం గ్రామంలో సుమారు 300 ఎకరాలలో మాజీ శాసనసభ్యులు శ్రీ గోకరాజు రంగరాజు, శ్రీ గోకరాజు వెంకట్రాయుడు (పాండు) మూడవ పంట పశకంలో "బి. ఆర్—8, బి. ఆర్—5" మొదలగు వరివంగడాలను సాగు చేశారు. సగటున రాలుబడి 40 బస్తాలు. 75 కె.జి లు గలవి. అధిక పంటగా 42 బస్తాలు రాలుబడి (75 కె.జీలు) వచ్చింది. 300ం ఎకరాలలో సరాసరి రాలుబడి 36 బస్తాలు దిగుబడి వచ్చింది. చెరుకుమిల్లులో శ్రీ మంతెన వెంకట్రాజు పొలములో మొదటి పంట బి. ఆర్—8 36 బస్తాలు సగటు రాలుబడి వచ్చింది. అధిక వర్షములవల్ల ఎకరానికి సుమారు 5 బస్తాలు రాలుబడి తగ్గినట్లు అధికారులు భావిస్తున్నారు.

మధ్యపంటకు ప్రభుత్వమువారు సరఫరా చేసిన బి. ఆర్—8, సి. ఆర్. 1014, టి. 141 మొదలగు విత్తనాలను (డ్రైపాగ్) మరియు మామూలు పద్ధతిలో పూడ్చారు. పంటలు పండించుటకు ముందుకు వస్తున్న రైతులను జిల్లాకలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం అభినందిస్తూ, ప్రతిరైతు ఇలా ముందుకు వచ్చి ప్రభుత్వంతో సహకరించి సంవత్సరమునకు 3 పంటల పథకమును జయప్రదంచేస్తే ఆహారసమస్య తీర్చుకోగలమని చెప్పారు.

గుడివాడిలో ప్రకాశం జయంతి

గుడివాడ, నవంబరు 3 : గుడివాడలో శ్రీ పోరుగంటి సుబ్బారావు వసత భవనములో పామర్రు భారతీ సమితి ఆధ్వర్యములో "ఆంధ్ర కేసరి" శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులు జన్మదినోత్సవం జరిగింది.

సభకు శ్రీ కరెడ్ల నరసింహం అధ్యక్షత వహించారు. ప్రకాశంపంతులుగారి జీవిత విశేషాలను, దేశాభిమానమునుగూర్చి శ్రీ ఏనుగు తమ్మిరాజు, షేక్ ఆలీ ప్రభృతులు పంపిన సందేశమును శ్రీ కోగంటి దుర్గాప్రసాద్ భార్జునరావు చదివారు. శ్రీ కోడూరి శ్రీరాములు పద్యములు చదివారు.

శ్రీయుతులు నిమ్మొని వెంకటప్పయ్య శాస్త్రి, ఇల్లింగరాజు విజయరామయ్యలు పంతులుగారి రాజకీయ ప్రజ్ఞావిశేషములను గూర్చి, వారి ప్రజాసేవనుగూర్చి పుగ్గడించుచూ, వారి ఆత్మకు శాంతిగూర్చుటకై భగవానుని ప్రార్థించారు.

శ్రీ కోగంటి దుర్గాప్రసాద్ భార్జునరావు వందన సమర్పణ చేశారు.

కేంద్ర రంగం పథకాలకు పెట్టుబడి

ప్రణాళికా సంఘం పరిశీలన

న్యూఢిల్లీ, నవంబరు 3 : నాలుగవ పంచవర్ష ప్రణాళిక కాలంలో కేంద్ర రంగం పథకాలకు ఒక్కొక్క దానికి ఖర్చు, గ్రాంట్లు ఏ దామాషాలో ఇవ్వాలో ప్రణాళికా సంఘం, కేంద్ర ఆర్థిక శాఖ సలహా సంప్రదింపులతో పరిశీలిస్తున్నది.

ఈ పథకాలకు, ఆయా కేంద్ర మంత్రిత్వ శాఖల ప్రణాళికలలో కేటాయింపులు జరుగుతాయి. వీటి తాలూకు వివరాలు సమర్పించవలసిందిగా కేంద్ర శాఖలను కోరడం జరిగింది.

ప్రణాళికా సంఘం కార్యదర్శి శ్రీ టి. డి. పాండే అధ్యక్షతన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాధికారులతో ఏర్పడిన ఒక సంఘం కేంద్ర రంగం పథకాలను పరిశీలించి 1966 తో నాలుగవ ప్రణాళిక నిమిత్తం సూచించబడిన పథకాల సంఖ్యను 90 నుంచి 52 కు తగ్గించింది. మూడవ ప్రణాళికలో చేరిన కేంద్ర రంగం పథకాల సంఖ్య 126.

సెప్టెంబరు 12, 13 తేదీలలో జాతీయాభివృద్ధి మండలి ఆమోదించిన కేంద్ర రంగం పథకాలలో వ్యవసాయ రంగానికి సంబంధించి 24, సాంఘిక సేవలకు సంబంధించి 22, రవాణాకు సంబంధించి మూడు, పరిశ్రమలకు సంబంధించి రెండు, విద్యుచ్ఛక్తికి సంబంధించి ఒకటి ఉన్నాయి.

డేనిష్ ప్రభుత్వ ఆటంకం

పాట్న, నవంబరు 3 : ఉక్కు చేతవాంనులకు భారత్ ఇచ్చిన ఆర్డరు మీద డేనిష్ ప్రభుత్వ ఆటంకం చేయించింది.

డేనిష్ కర్మాగారం వెజా భారత్ తయారు యిచ్చిన ఆర్డర్‌ను డెనిష్ ప్రభుత్వం అమలు చేయ నివ్వలేదని తెలియ జేశారు. అంతరాజకీయ ఉద్రిక్తతగల ప్రాంతాలకు తాము ఆయుధాలను పంపనివ్వనని డెనిష్ ప్రభుత్వం ప్రకటించింది.

ఆకివీడు సమితి భవనంలో జరిగిన జిల్లా అభివృద్ధి సందలి సమావేశంలో పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం ప్రసంగించారు. [illegible] శ్రీ పి. యస్. విశ్వనాథరాజు.

రక్షణ పరికరాల ఉత్పత్తి రెట్టింపు పెరుగుదల

కేంద్రమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా వివరణ

డెహ్రాడూన్, నవంబరు 3 : గత అయిదేళ్లలోపల మన రక్షణోత్పత్తులు రెట్టింపు పెరిగాయని, దిగుమతులు 128 నుంచి 42 కోట్ల రూపాయలకు తగ్గిపోయాయని రక్షణ సరఫరాల ఉత్పత్తి శాఖ మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా యిటీవల ఇక్కడ తెలియజేశారు.

స్వాతంత్ర్యం, ప్రజేశ సమగ్రతలకు విదేశ సహాయంపై ఆధారపడాలని ఏదేశం కోరుకోవడం అందువల్ల రక్షణ పరికరాల ఉత్పత్తి రంగంలో మన దేశం స్వయం సమృద్ధం సాధించడానికి తీవ్ర కృషిచేస్తున్నదని అయన చెప్పారు.

ఇక్కడి ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ (ఆయుధ సామగ్రి) రజతోత్సవాలు మిశ్రా యిటీవల ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో మాట్లాడుతూ పై విధంగా చెప్పారు.

రక్షణ సామగ్రి కర్మాగారాల ఉద్యోగులు, కార్మికులు సమ్మెలలో పాల్గొనరాదని ఆయన విజ్ఞప్తి చేశారు.

సమ్మె చేసే హక్కు కార్మికులకి కలదని, వారి అతడు రాజకీయవాదుల ప్రయోజనాల కోసం తమ హక్కుపై దుర్వినియోగ పరచరాదని గత నెలలో ఒక రోజు జరిగిన సమ్మె ఫలితంగా కీలకమైన ఆయుధాల ఉత్పత్తికి అంతరాయం కలిగిందని శ్రీ మిశ్రా అన్నారు.

రాజకీయ పార్టీలవారు అయిదు లక్షల మంది రక్షణ రంగంలోని ఉద్యోగులను, కార్మికులను తమ పలుకుబడినుంచి వదలి వేయాలని ఆయన కోరారు.

గాంధీజీపై చలనచిత్రాలు

ఫిలిమ్స్ డివిజన్ సంకల్పం

న్యూఢిల్లీ, నవంబరు 3 : ఫిలిమ్స్ డివిజన్ సహకారంతో గాంధి స్మారకనిధివారు రచయారుచేసిన గాంధీజీ జీవిత చరిత్రను సవరించే "మహాత్మా" పలన చిత్రానికి సంబంధించిన బెంగాలి, ఇంగ్లీషు, హిందీ, తమిళం, తెలుగులలో 14 భాగాలను కేంద్ర రేడియో సమాచార శాఖకు సంబంధించిన ఫిలిమ్స్ డివిజన్ రూపొందిస్తున్నది.

దేశం భారతీయ జీవితం పద్ధతులలో మహాత్మా గాంధి ఎలా మారిపోయారో వివరిస్తూ సుమారు చిత్రాలు తయారు చేయనున్నది ప్రత్యేక విభాగాన్ని కూడా ఏర్పాటు చేశారు. స్త్రీ సంక్షేమం, హరిజనోద్ధరణ, యువజనులు, సేవ, చేతివృత్తులు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై ఈ చలనచిత్రాలు రూపొందిస్తారు.

గాంధీజీ జన్మస్థలమైన 'పోరబందర్'పై చలన చిత్రం షూటింగును ఫిలిమ్స్ డివిజన్ పూర్తి చేసింది.

న్యూఢిల్లీ, నవంబరు 3: పశ్చిమ బెంగాల్ సమాచార విభాగం మాజీ కమీషనర్ శ్రీ ఎన్. దత్ శ్రీ ఎస్. శ్రీనివాసరావు స్థానంలో కేంద్ర సమాచార విభాగం కమీషనర్‌గాదనిని స్వీకరించారని మొన్న ఇక్కడ ప్రకటించబడింది.

"త్వరపడు! కాఫీకోసం అందరూ ఎదురు చూస్తున్నారు!"



"నేను క్షణంలో తయారు!"

అసలైన కాఫీ రుచి,సువాసన తక్షణం పొందే విధానం

మరొక బాన్ టిన్ కొనండి

బ్రూక్ బాండ్ వారిచే అతి జాగ్రత్తగా తయారుచేయబడినది

473C/1 TEL

విశాలాంధ్ర ప్రచురణ నిలుపుదల

విజయవాడ, నవంబరు 3 : "విశాలాంధ్ర" దినపత్రిక ప్రచురణ వివాదంపై విజయవాడ మూడవ అడిషనల్ జిల్లా మున్సిఫ్‌కోర్టులో కేసు విచారణ సోమవారానికి వాయిదా పడింది. నవంబరు 1వ తేదీన విశాలాంధ్ర ఎడిటర్, ప్రింటర్, పబ్లిషర్‌గా శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు తెచ్చిన దావామీద మున్సిఫ్, శ్రీ పి. వెంకన్న వంతున జారీచేసిన తాత్కాలిక ఇంజక్షన్ మీద నవంబరు 2 నుంచి "విశాలాంధ్ర" ప్రచురణ నిలిపివేయబడింది.

దావా పరిష్కారం చేసే వరకు పత్రిక ప్రచురణను నిలిపి వేయాలని విశాలాంధ్ర విజ్ఞాన సమితి జనరల్ మేనేజరును కోర్టు వారు ఆదేశించారు. ప్రెస్—బుక్స్ రిజిస్ట్రేషన్ చట్టంలోని 2వ సెక్షన్‌కింద శ్రీ రాజగోపాలరావు దావా దాఖలు చేస్తూ, చట్టంలోని 8వ సెక్షన్‌లో నిర్దేశించబడిన ప్రకారం, తాము ఇచ్చిన డిక్లరేషన్ రద్దు కానంత వరకు ఆ పత్రికను ప్రచురించి, అలా ప్రచురించడం ద్వారా రాగల "రిస్క్"లకు తనను గురి చేసే అధికారం ఎవ్వరికీ లేదని వాదించారు.

"విశాలాంధ్ర" ఎడిటర్, ప్రింటర్, పబ్లిషర్‌గా తన స్థానే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగేవరకు, ఆ పత్రిక ప్రచురణను నిలుపు చేస్తున్నట్లు శ్రీరాజగోపాలరావుస్థానికపత్రికలలో అడ్వర్‌టైజుమెంట్లు ఇచ్చారు. అయినప్పటికి ఎడిటర్,ప్రింటర్,పబ్లిషర్‌గా శ్రీరాజగోపాలరావు పేరుమీద అక్టోబరు 31న "విశాలాంధ్ర" ప్రచురణ జరిగింది. దీనిమీద శ్రీ రాజగోపాలరావు స్థానిక జిల్లా మున్సిఫ్‌కోర్టులో దావా దాఖలు చేయగా ఆ పత్రిక ప్రచురణను నిలుపు చేస్తూ కోర్టువారు తాత్కాలిక ఇంజక్షన్ ఇచ్చారు. ఆ ప్రకారంగా విశాలాంధ్ర ప్రచురణను నిలిపివేస్తున్నట్లు స్థానిక పత్రికలలో విశాలాంధ్ర విజ్ఞానసమితి జనరల్ మేనేజరు అడ్వర్‌టైజ్ మెంట్ చేశారు.

రాంచీ విశ్వనాథ్ చౌక్‌లో నెహ్రూ విగ్రహం

మృతవీరుల స్మారక సంఘం వ్యతిరేకత

రాంచి, నవంబరు 3 : ధుర్వాలోని విశ్వనాథ్ చౌక్‌వద్ద నెహ్రూ విగ్రహాన్ని నెలకొల్పడాన్ని రాజ్యాంగబద్ధంగా, శాంతియుతంగా ప్రతిఘటించడానికి రాంచీ మృతవీరుల స్మారక సంఘం నిర్ణయించుకున్నది.

సంఘం కార్యదర్శి శ్రీ సత్యదేవ్‌సాహు మొన్న రాత్రి ఇక్కడ పత్రికా విలేఖరులకు ఈ విషయం తెలియజేస్తూ, ఆ ప్రాంతంలో మృతవీరుడు టాకుర్ విశ్వనాథ్‌సహదేవ్ స్మారక స్థూపం నెలకొల్పాలని కోరారు. 1857లో బ్రిటిషువారు టాకూర్ విశ్వనాథ్‌ను అక్కడ ఉరితీశారు.

అక్కడ ఆయన విగ్రహాన్నే నెలకొల్పాలని 1949 లో శ్రీ నెహ్రూయే ప్రకటించారని కాని ఇప్పుడు భారీ ఇంజనీరింగ్ కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ మాలవ్యా అక్కడ నెహ్రూ విగ్రహం నెలకొల్పడానికి ఏర్పాట్లు చెస్తున్నారని శ్రీ సాహు అన్నారు. అలా చేయనలదని శ్రీ మాలవ్యాకు ఎన్నో విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకపోయిందని, ఆ ప్రయత్నాలను వతిఘటించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ హిదయతుల్లాకు హైదరాబాద్ పురపాలకసంఘం వారు అక్టోబరు 26న పబ్లిక్‌గార్డెన్స్‌లో పౌర సన్మానం చేశారు. మేయరు శ్రీమతి కుముద్‌నాయక్ చార్‌మినార్ నమూనా పేటికను బహూకరించారు.

పొదుపు ప్రజలకే ప్రయోజనకరం

ఉపప్రధాని మొరార్జీ దేశాయ్ వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 3:

పొదుపు చేయడం తనుకే ప్రయోజనకరమని చిన్న మొత్తాల పొదుపు ఉద్యమంలో పెట్టుబడి లాభదాయకమన్న భావం ప్రజలలో కలిగితే, ఈ ఉద్యమం యితోధిక శక్తివంతం కాగలదని, దీనిని సాధించడానికి అధికార, అధికారేతర సంస్థలనుమధ్య పూర్తి సమన్వయం అవసరమని ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ చెప్పారు.

జాతీయ పొదుపు ఉద్యమం కేంద్ర సలహా బోర్డు సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆర్థిక మాంద్యం, పెక్కు ప్రాంతాలలో వ్యవసాయ వైఫల్యం కారణంగా గత రెండు, మూడు సంవత్సరాలకాలంలో చిన్న మొత్తాల పొదుపు ఉద్యమానికి చిక్కులు ఎదురైనవని ఆయన అన్నారు.

అభివృద్ధి సాధనకు వనరుల అవసరం, అభివృద్ధి సాధనలో అందరూ పాల్గొంటున్నారన్న భావం కల్గించవలసిన అవసరంతోబాటు పొదుపు అలవర్చుకోవడం పౌరుల శ్రేయస్సుకే అవసరమని ఆయన చెప్పారు. ముఖ్యంగా తక్కువ ఆదాయం వర్గంవారిలో యిది మరింత అవసరమన్నారు.

చిన్న మొత్తాల పొదుపు సేకరణలో పాల్గొనే ఏజెంట్ల పాత్రను గురించి ప్రస్తావిస్తూ ప్రజలలో అత్యధిక భాగం నిరక్షరాస్యులైనందున, పొదుపు పెట్టుబడి ప్రాముఖ్యాన్ని వారు అర్థం చేసుకొనలేకపోతున్నందున ఏజెంట్లు అవసరమవుతున్నారని ఉపప్రధాని చెప్పారు. గౌరవ ఏజెంట్లు ప్రజలలో ఈ ఉద్దేశ్యాన్ని పాదుకొల్పాలన్నారు.

నిర్బంధ పొదుపు అవసరం గురించి చెబుతూ శ్రేయోరాజ్య సాధనలక్ష్యంలో యిదొక ముఖ్యమైన మెట్టు అని ఉపప్రధానిచెప్పారు. ప్రతివారికీ నిర్బంధంగా కొంత బీమా సమకూర్చడమే దీని లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

ఆర్థిక శాఖ సహాయమంత్రి శ్రీ కె. సి. పంత్, కొన్ని రాష్ట్రాల మంత్రులతో సహా వివిధ రాష్ట్రాలప్రతినిధులు ఈ సమావేశానికి హాజరైనారు.

గ్రామీణ ప్రాంతాలలో పొదుపు సమీకరించడానికే గాక ధనవంతులైన గ్రామీణులు తమ ఆదనపు ద్రవ్యాన్ని బ్యాంకులలో దాచుకొనేలా ప్రోత్సహించడానికి కూడా గ్రామీణ పొదుపు ఉద్యమాన్ని నిర్వహించే పథకాన్ని కేంద్ర సలహా బోర్డు పరిశీలించింది.

అరవై వేలకు పైగా గ్రామీణ శాఖలు గల తపాలా సేవింగ్సు బ్యాంకులు ప్రధానంగా ఈ బాధ్యత వహించాలని బోర్డు అభిప్రాయపడింది.

జీతాల పొదుపు పథకాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రతి పారిశ్రామిక వాడలోను ఒక తపాలా సేవింగ్సు బ్యాంకును ప్రారంభించాలని బోర్డు సూచించింది.

—:o:—

అమ్మాన్, నవంబర్ 3 : ఇక్కడ అమెరికా రాయబార కార్యాలయంపై ప్రదర్శకులు దాడిచేసి రాళ్లు రువ్వారు. భద్రతా సైనికులతో ప్రదర్శకులు ఘర్షణపడ్డారు.

సహకార రంగంలో స్వచ్ఛంద కృషి

ప్రభుత్వం అదుపు ఉండరాదని ఉపప్రధాని మొరార్జీ దేశాయ్ సలహా

న్యూఢిల్లీ, నవంబర్ 3:

సహకార రంగంలో స్వచ్ఛంద కృషివల్ల యితోధిక సత్ఫలితాలు కలిగే వీలున్నదని, ప్రభుత్వం ఈ ఉద్యమానికి తోడ్పడవచ్చునుగాని, దానిని అదుపుచేయరాదని ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ నిన్న యిక్కడ పేర్కొన్నారు.

జాతీయ సహకార సంఘం ఏర్పాటుతో దేశంలో సహకారోద్యమం ఉరవడి పెరిగిందని ఆయన చెప్పారు.

గుజరాత్, మహారాష్ట్ర, మదరాసు రాష్ట్రాలలో సహకార సంఘాలు ఎంతో చక్కటి కృషి చేస్తున్నవని, ఇతర రాష్ట్రాలు వాటిని అనుసరించాలని ఆయన అన్నారు.

అఖిలభారత సహకార వారోత్సవాలను ప్రారంభిస్తూ, మహిళలు తమ పిల్లలకు సహకారాన్ని గురించి బోధించడానికి వీలుగా వారికి సహకారోద్యమంలో పాల్గొనడానికి పూర్తి అవకాశం ఇవ్వాలని ఆయన చెప్పారు. దేశంలో సహకారోద్యమానికి పటిష్టమైన పునాదులు వేయడానికి ఇదొక్కటే మార్గమన్నారు.

సహకార వారోత్సవాల ప్రారంభోత్సవానికి కేంద్ర సహకారశాఖ సహాయమంత్రి శ్రీ గురుపాదస్వామి, కొందరు దవుత్య ప్రముఖులు కూడా హాజరైనారు.

ఆర్థిక అసమానత్వాన్ని తగ్గించి, సమానత్వాన్ని కొనిరావడం లక్ష్యంగాగల సహకారోద్యమాన్ని చిత్తశుద్ధితో కొనసాగించాలని ఉపప్రధాని చెప్పారు. ఉద్యమానికి అగ్రగాములుగా ఉన్న పదవులు, స్వప్రయోజనాలకోసం పనిచేస్తే ఉద్యమం విఫలమవుతుందని ఆయన హెచ్చరించారు.

జాతీయ సహకార సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ బ్రహ్మప్రకాశ్ (పార్లమెంటు సభ్యుడు) మాట్లాడుతూ, సహకారోద్యమ నాయకులు అధికార దాహార్తులు కారాదని అన్నారు.

ఉత్సవాలు జయప్రదం కావాలని కోరుతూ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, వివిధ రాష్ట్రాల గవర్నర్లు పంపిన శుభాకాంక్షలను సమావేశంలో చదవడం జరిగింది.

జల్పాయిగురి అధికార్లపై చర్య

వరద హెచ్చరిక చేయని కారణంగా

కలకత్తా, నవంబరు 3 : అక్టోబరు నాలుగవ తేదీన జల్పాయ్‌గురి ప్రజలకు వరదలను గురించిన హెచ్చరిక చేయకపోవడానికి ప్రధానంగా బాధ్యులుగా శ్రీ ఎస్.ఎన్. రే(ఐ.సి.ఎస్.) జరిపిన అధికార దర్యాప్తువల్ల నిర్ణయించబడిన జల్పాయ్ గురి డివ్యూటీ కమిషనర్ శ్రీ ఎస్.పి. మల్లిక్‌ను అక్కడనుంచి పశ్చిమబెంగాల్ ప్రభుత్వం నిన్న బదిలీచేసింది.

ఆయన స్థానంలో రెవిన్యూ బోర్డు ప్రత్యేకాధికారి శ్రీ ఎస్.బి. మజుందార్ నియమించబడ్డారు.

జల్పాయ్‌గురిలోని నీటిపారుదల శాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ కె. ఎల్. మిత్రా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ కె.పి. చౌధురి స్థానే శ్రీ హెచ్.ఎన్. బ్రహ్మ, శ్రీ ఎస్.ఎన్. రాయ్‌లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మరొక ఉత్తర్వు చేసింది.జల్పాయ్‌గురిలోని ఇంజనీర్లు 'తీవ్ర ప్రమాదం సంభవించగల అవకాశం కలదని ప్రజలను హెచ్చరించవలసింది'గా పౌర అధికారులకు సలహా ఇచ్చి ఉండవలసిందని శ్రీ ఎస్.ఎన్. రే తమ నివేదికలో పేర్కొన్నారు. (యు.ఎన్.ఐ.)

హౌరా - మద్రాసు రైళ్ళ నడక వేళలలో మార్పు

కలకత్తా, నవంబరు 3: ప్రస్తుతం జార్సుగూడా, టిట్లాఘర్, విజయనగరం మళ్ళింపు మార్గంపై నడుపబడుతున్న 3 అప్, 4 డౌన్ హౌరా—మద్రాస్ మెయిలు రైలు బండ్లు హౌరానుంచి బయలుదేరే, చేరే వేళలు నవంబరు 4 వ తేదీనుంచి మార్పు చేయబడినవని ఆగ్నేయ రైల్వే ప్రజా సంబంధాల అధికారి నిన్న ఒక పత్రికా ప్రకటనద్వారా తెలియజేశారు 3 అప్ హౌరా—మద్రాసు మెయిలు మళ్ళీ ప్రకటన జరిగే పర్యంతం మధ్యాహ్నం గం. 2.20 నిమిషాలకు బయలుదేరును. ఇప్పుడీ బండి సాయంకాలం 6.10 గంటలకు బయలుదేరుతున్నది. ఈ బండి, మళ్ళింపు మార్గంలోని ఖర్గపూర్, టాటానగర్, చక్రధరపూర్, రూర్కేలా, జార్సుగూడా, బోలాంగిరి, టిట్లాఘర్, రాయఘడ, విజయనగరం స్టేషనులలో ఆగుతుంది. అయితే వాల్తేరుకు యీ బండి మామూలుగా ఇప్పటిలాగే మధ్యాహ్నం 12.25 గంటలకు చేరగలదు.

4 డౌను, మద్రాసు— హౌరా మెయిలు, వాల్తేరులో మధ్యాహ్నం 1.25 గంటలకు ఇప్పటి మాదిరే బయలుదేరి హౌరా మర్నాడు ఉదయం ఇప్పటిలాగా 8.15 గంటలకు కాక, 11.30 గంటలకు చేరుతుంది.

అపోలో-7 యాత్రికులకు పతకాల బహూకృతి

జాన్సన్ సిటి, నవంబరు 3: అపోలో—7లో రోదసీ యాత్ర చేసిన వ్యోమగాములకు అధ్యక్షుడు జాన్సన్ నిన్న పతకాలు బహూకరించారు. షిర్రా, ఇసిని, కన్నింగ్‌హామ్‌లకు జాన్సన్ 'నాసా' అవార్డులను బహూకరించారు.

మద్యనిషేధంపై గోవా ఎ.ఐ.సి.సి.లో తీవ్రంగా చర్చ

నవాజి, నవంబర్ 3: రానున్న ఎ. ఐ. సి. సి. సమావేశంలో దేశంలో మద్యనిషేధం అమలుకు ఒక గడువు లేదీ నిర్ణయించడానికిగాని, నాల్గవ ప్రణాళిక గురించి చర్చించడానికి గాని సమ్మతించరాదన్న కాంగ్రెస్‌కార్యవర్గం తీర్మానాన్ని కొందరు ప్రతినిధులు గట్టిగా ప్రతిఘటించవచ్చు.

మద్యనిషేధ వాదులు ఈ సమస్యను ఎ. ఐ. సి. సి. దృష్టికి తెచ్చి, మద్యనిషేధంఅమలు జరగబడగలదని గట్టి హామీ పొందేందుకు ఒక సభను ఏర్పాటు చేయాలని తలపెట్టారు.

అఖిల భారతమద్యనిషేధ పిందరి సభ్యులు కొందరు ఇక్కడకు వచ్చి పత్రికావిలేఖరులకు ఎ. ఐ. సి. సి. ప్రతినిధులకు ఇందుకు సంబంధించిన పత్రాలను పంచి పెట్టడం ప్రారంభించారు.

శ్రీయుతులు మొరార్జీదేశాయ్, కాదునాథ్ నందా, దేబర్ వంటి పెద్దమనుషుల నాయకులు మద్యనిషేధ విధానం శీఘ్రంగా అమలు జరగాలని వాంఛిస్తున్నారని కాగా, శ్రీయుతులు నిజలింగప్ప, చవాన్, పాటిల్‌వంటి కొందరు నాయకులు మద్యనిషేధం నిదానంగా అమలుపరచడానికి శాసనంకంటే ప్రజలను ఒప్పించే పద్ధతి మంచిదని వాంఛిస్తున్నారని తెలుస్తున్నది.

సోమవారం నాడు జరిగే కార్యవర్గ సమావేశానికి హాజరవుతున్న ముఖ్యమంత్రులు ఈ విషయంపై తొందరపడి తీసుకొనదగిన నిర్ణయాన్ని ప్రతిఘటించగలరని తెలుస్తున్నది.

శ్రీ ఎస్. ఎన్. మిశ్రా నాయకత్వాన గల ఎనిమిదవ వర్గం నాల్గవ ప్రణాళిక పై చర్చ విషయంలో నాయకత్వం తాత్సారం చేయరంపై దాడి చేయగలదని తెలుస్తున్నది.

శ్రీ మిశ్రా కొద్దిరోజుల క్రితం ఒకప్రకటన చేస్తూ నాల్గవప్రణాళిక పై చర్చ జరిగే అవకాశం ఎ. ఐ. సి. సి. కి ఇవ్వకపోవడం పక్షపాతం చూపన్నారు.

దేశ ఆర్థిక పరిస్థితి పై, ముఖ్యంగా నాల్గవ ప్రణాళిక పై నవంబర్ 5 లేక 6 వ తేదీ రాత్రి సమావేశంలోచర్చ జరగాలని మిశ్రా వర్గం కోరవచ్చు.

కాంగ్రెసు నుంచి చీలినవారు బేషరతుగా తిరిగి చేరవచ్చు

మధ్యప్రదేశ్ పి.సి.సి. అధ్యక్షుని ప్రకటన

ఇందోర్, నవంబర్ 2

కాంగ్రెసునుంచి విడిపోయినవారు 'బేషరతుగా' తిరిగి మాతృసంస్థలో చేరడానికి సంస్థ తలుపులు 'ఎల్లప్పుడు తెరిచే' వుంటాయని మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మిశ్రాలాల్ గంగ్వాల్ నిన్న యిక్కడ చెప్పారు.

పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, గత పార్వతిక ఎన్నికలకు పూర్వం కాంగ్రెస్ నుంచి విడిపోయిన వారందరూ తిరిగి సంస్థలోకి వచ్చేలాచేయడానికి సంస్థకు తోచిన పద్ధతిలో ప్రయత్నిస్తామని ఆయన అన్నారు.

పార్టీ ఫిరాయించినవారి విషయంలో రాష్ట్ర శాఖ అధిష్టానవర్గం వైఖరినే అనుసరిస్తుందని ఆయన చెప్పారు.

రాష్ట్ర గవర్నరు 20 మంది మంత్రుల రాజీనామాను ఆమోదించిన విషయం ప్రస్తావిస్తూ, తాము దానికి అంతగా ప్రాముఖ్యమివ్వడం లేదని ఆయన అన్నారు. ఏమైనా ఈ సంఘటన మంత్రులమధ్య ఐక్యతకు, వారి బలానికి ఋజువుగా పేర్కొనడానికి వీలులేదని ఆయన చెప్పారు.

నరసింగరావు దీక్షిత్ ప్రకటన

రాష్ట్ర మాజీ విద్యాసంచాలకుడు శ్రీ నరసింగరావుదీక్షిత్ భోపాల్‌లో నిన్న సాయంత్రం ఒక ప్రకటన చేస్తూ, పార్టీ ఫిరాయించిన వారు తిరిగి కాంగ్రెసులో చేరితే సగౌరవంగా సమ్మతించడం జరుగదని నమ్మకం వారికి కలిగించవలసి ఉంటుందని పేర్కొన్నారు.

శ్రీ దీక్షిత్ పి.సి.సి. అధ్యక్ష పదవి ఎన్నికలో శ్రీ గంగ్వాల్‌లో పోటీచేసి ఓడిపోయారు.

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెసునుంచి విడిపోయిన వారి కథ చిత్రమైనదని, విషాదకరమైనదని పరిశీలకులతో వారు పార్టీనుంచి వెళ్లిపోయారని ఆయన చెప్పారు.

విడిపోయినవారిని తిరిగి కాంగ్రెసులోనికి రప్పించడానికి పి.సి.సి. అధ్యక్షుడు చేసే కృషికి తాము హామీ ఇస్తున్నట్లుగా సహకారమివ్వగలమని ఆయన తెలిపారు. (యు.ఎన్.ఐ.)

సిక్కు యాత్రికులకు పాక్ అధికారుల అవరోధం

ఫిరోజ్‌పూర్, నవంబరు 3 : గురు నానక్ జన్మదినోత్సవం సందర్భంగా పాకిస్తాన్‌లోని నాన్ కానాసాహిబ్‌కు యాత్ర చేయదలచి బయలుదేరిన సుమారు 50 మంది సిక్కు యాత్రికులు మొన్న రాత్రి ఆశాభంగం చెంది మధ్యలో హుస్సేనీవాలా సరిహద్దు నుంచి వెనుదిరిగి రావలసి వచ్చింది.

సరిహద్దు సూచనేలుబడిన మీదట వచ్చారు అనే నెపంతో పాకిస్తానీ అధికారులు యీ యాత్రికులను పాకిస్తానీ భూభాగంలోనికి ప్రవేశించనీయలేదు.

మొన్న రాత్రివరకు యీ సరిహద్దు గుండా 849 మంది సిక్కు యాత్రికులు గురు నానక్ జయంతి సందర్భంగా యాత్ర చేశారానికి పాకిస్తాన్‌లోనికి ప్రవేశించారు.

ఈ యాత్రికులు, నవంబరు 7 వ తేదీన భారత్‌కు తిరిగి చేరుకొంటారు.

—:o:—

వీరమాచనేని సత్యనారాయణ మృతి

విజయవాడ, నవంబరు 3 : ప్రముఖ నాస్తికుడు "బంగారు పంకెన్న" చిత్రనిర్మాత శ్రీ వీరి మాచనేని సత్యనారాయణ ఈ రోజు తెల్లవారు జామున హృద్రోగంతో హఠాత్తుగా పరలోకానికి వెళ్లారు.

వీరి వయస్సు 48 సంవత్సరాలు.

విజయం మూర్తీభవించిన చిత్రం

PNB-CBI-53-68

"నేను 'సెంట్రల్'నందు నా డబ్బు దాచుకొంటాను. మీరు కూడా ఎందుకు చేయకూడదు? నేను విద్యార్థినిగా డబ్బు దాచడం ప్రారంభించాను. ఉద్యోగంలో జేరిన తర్వాతకూడా ఆ పనే చేశాను. ఇప్పుడు ఆగ్జిమ్ బ్యాంకు గృహిణిగా నేను యింకా దాస్తున్నాను. నా పాస్ బుక్ ? నా విజయానికి కారణమైన గాథ తెల్పుతుంది — అంతా అంకెలే !"

మీరు కూడా డబ్బు దాచవచ్చు. నేడే ప్రారంభించండి. మీకు దగ్గరగా వుండే 'సెంట్రల్'కు వెళ్లి

* హోమ్ సేవింగ్సు అకౌంటు
* టర్మ్ డిపాజిట్ అకౌంటు
* రెకరింగ్ డిపాజిట్ అకౌంటు

యేదైనా ప్రారంభించండి.

డబ్బు దాచడం స్త్రీలకు గల ప్రత్యేక వాక్చక్యం అనే విషయం జ్ఞప్తికి గుర్తుంచుకోండి !

'సెంట్రల్' నందు డబ్బు దాచడమే మీకు ఆనందం.

ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు:
మహాత్మా గాంధి రోడ్, బొంబాయి-1.
వి. సి. పటేల్ —చేర్మన్

ఆధునికమైన దిట్టమైన

7½ టన్నుల డాడ్జ్/ఫార్గో రాకెట్ ట్రక్కు,

శక్తివంతమైన 120 హెచ్.పి. డీసెల్ ఇంజినుతో



■ హెచ్చు సరకులను మోస్తుంది ■ ఆధునికమైన ముందు భాగము వలన నడుపుట ఎంతో సౌఖ్యముగా ఉంటుంది ■ ముచ్చటవేసే ఆకారము మరియు ఎలిగేటర్ రకముగా తెరచుకొనే బోనెట్ ■ ఫ్యూయల్ ఖర్చులో ఎంతో పొదుపు మరియు ఎంతో శక్తివంతమైన 120 హెచ్‌పి 6-354 డీసెల్ ఇంజిను ■ 164 లీటర్లు పట్టే ఫ్యూయల్ టాంకు

డాడ్జ్/ఫార్గో ట్రక్కుకు మాత్రమే యీ విశేషాంశములన్నీ కలవు.

మరియు పూర్తి నార్మల్ కంట్రోలుతో నడుపుటకు ఎంతో సౌఖ్యముగా ఉంటుంది



PAL
దీ ప్రీమియర్ ఆటోమొబైల్స్ లిమిటెడ్, బొంబాయి-70.

పెచ్చు లాభములకు రాకెట్‌ను కొనుక్కోండి

డాడ్జ్ డీలరు : బెజవాడ మోటారు స్టోర్సు, విజయవాడ.

ఫార్గో డీలర్సు : సుందరం మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్. మద్రాసు & బెంగుళూరు.

(సబ్ డీలర్సు : గారపాటి గారేజి, 1959, విజయవాడ-3 * శ్రీ ఎట్టాబిరామ్ కమర్షియల్ సిండికేట్, కాకినాడ&విశాఖపట్నం * వీ యస్ ఆటోమొబైల్స్, నెల్లూరు * టి యస్ రఘునాథరెడ్డి, కడప * పి. వి పాయ&కో, గుంటూరు & మర్రూరు * శ్రీ వెంకటేశ్వర ఆటోమొబైల్స్, సూర్యాపేట * ఎన్. రాజగోపాల్, అనంతపూర్ * మణి బ్రదర్స్, కర్నూలు.)

Printed and Published by Nageswara Rao Estates Private Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press Gandhi Road, Vijayawada-3. Editor : K. Sambhu Prasad Phone Vijayawada 6667 & 5226